# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 196 శనివారం 08-06-2024 పేజీలు : 5



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దినపత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.



# ఒక్కడే నడిచారు.. కమలాన్ని కుదిపారు..!

# రాహుల్ గాంధీ.. ద కింగ్ ఆఫ్ అలయన్స్..!

**ఢిల్లీ:** రాహుల్‌గాంధీపై ఎన్నెన్ని కామెంట్లో. తడబడ్డాడన్నారు, నిలబడలేడన్నారు, గెలవలేరన్నారు.. ఎంత తొక్కాలో అంత తొక్కే ప్రయత్నం చేశారు. బట్.. వీటన్నింటికీ ఒకేసారి సమాధానం ఇచ్చేశారు. కాంగ్రెస్‌ను ఫామ్‌లోకి తీసుకొచ్చి, కూటమిని నడిపించగలనని నిరూపించారు. సో, రాహుల్ గాంధీ నెక్ట్స్ స్టెప్ ఏంటి? ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నుకుంటారా? కూటమి తరపున ప్రధాని అభ్యర్థి అని చెప్పేస్తారా? రాహుల్ గాంధీపై ఎన్నెన్ని కామెంట్లో. తడబడ్డాడ న్నారు, నిలబడలేడన్నారు, గెలవలేరన్నారు.. ఎంత తొక్కాలో అంత తొక్కే ప్రయత్నం చేశారు. బట్.. వీటన్నింటికీ ఒకేసారి సమాధానం ఇచ్చేశారు. కాంగ్రెస్‌ను ఫామ్‌లోకి తీసుకొచ్చి, కూటమిని నడిపించగలనని నిరూపించారు. సో, రాహుల్ గాంధీ నెక్ట్స్ స్టెప్ ఏంటి? ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నుకుంటారా? కూటమి తరపున ప్రధాని అభ్యర్థి అని చెప్పేస్తారా? ఫలితాల ముందు వరకు.. బీజేపీని ఢీకొట్టగలరా అనే సందేహించారంతా. 2014లోనే సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, 2019లో అంతకుమించి ఫలితాలు సాధించి.. 2024కి ఏకంగా 400 టార్గెట్ పెట్టుకుంది బీజేపీ. ప్రత్యర్థిని తలెత్తి చూడాలంటేనే గుండెలు జారిపోవాలనే రీతిన ఎదిగి కూర్చుంది కమలం పార్టీ.

ప్రధానిగా మోదీ ఛరిష్మా అంతకంతకూ పెరుగుతోంది. అయినా సరే.. కాంగ్రెస్ కూటమి అధికారానికి అడుగు దూరం వరకు రాగలిగిందంటే కారణం.. కచ్చితంగా రాహుల్ గాంధీనే. బిహార్‌లో కూటమి పార్టీ అయిన ఆర్జేడీ అనుకున్నన్ని సీట్లు దక్కించుకోలేకపోయింది. తెలంగాణలో 14కు పైగా సీట్లు వస్తాయని టార్గెట్ పెట్టుకుంటే.. 8 సీట్లు మాత్రమే వచ్చాయి. అదే సమయంలో ఏపీలో టీడీపీ కూటమికి ఏకంగా 21 సీట్లు వచ్చాయి. ఈ రెండు మూడు పరిణామాల వల్లే అధికారానికి అడుగుదూరంలో ఆగిపోయారు గానీ.. లేదంటే సంచలనమే జరిగేది. 2014 నుంచి దేశంలో అంతకంతకూ పెరుగుతూ వెళ్తోంది బీజేపీ. ప్రాంతీయ పార్టీలకే కాదు.. కొన్ని జాతీయ పార్టీలకు సైతం బీజేపీ ఓ బాహుబలి పార్టీ. అలాంటి పార్టీని ఢీకొట్టేందుకు ఒక్కడై బయల్దేరారు రాహుల్‌గాంధీ. దేశవ్యాప్తంగా బీజేపీని ఢీకొట్టడం అసాధ్యం కాదనేలా.. ఓ ప్రణాళిక రూపొందించుకున్నారు. అదే.. భారత్ జోడో యాత్ర. తమిళనాడు నుంచి మొదలుపెట్టి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. జోడో యాత్ర కొనసాగుతున్నప్పుడే కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇది రాహుల్ సాధించిన తొలి విజయం. ఆ తరువాత ఆర్నెళ్లలోనే.. పార్టీ ఉనికే లేదనుకున్న తెలంగాణలో ఏకంగా అధికారం చేపట్టింది. అలా ఒక్కొక్కటిగా రాహుల్ యాత్రతో పాటు కాంగ్రెస్ పార్టీ జైత్రయాత్ర కొనసాగింది. ఎక్కడైతే రాహుల్ జోడో యాత్ర మొదలైందో.. అక్కడే కాంగ్రెస్ కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. తమిళనాడులో పట్టుసాధించేందుకు, తమిళులను ఆకర్షించేందుకు బీజేపీ పెద్దలు చేయని ప్రయత్నం లేదు. ఆల్‌మోస్ట్ అందరూ తమిళనాట పాగా వేసి ప్రచారం చేశారు. అలాంటి రాష్ట్రంలో బీజేపీ బోణీ కూడా కొట్టకుండా చేయగలిగారు. కాంగ్రెస్ ముక్త్ భారత్. ఇదీ బీజేపీ నినాదం. దేశంలో ఎక్కడా కాంగ్రెస్ పార్టీ లేకుండా చేయాలనేదే కమలదళం లక్ష్యం. టార్గెట్‌లో భాగంగా కాంగ్రెస్ చేతిలో ఉన్న ఒక్కో రాష్ట్రాన్నీ చేజిక్కించుకుంటూ వచ్చింది. ఈ ఐదేళ్లలో పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ మెజారిటీ విజయాలన్నీ బీజేపీవే. సో, ఆ పరిస్థితుల నుంచి ఓ స్ట్రాటజీ తయారుచేసుకున్నారు రాహుల్‌గాంధీ. బీజేపీ నిలువరించాలంటే.. ప్రతిపక్షాలన్నీ ఏకమవ్వాలనే ఓ నిర్ణయం తీసుకున్నారు. అదే లక్ష్యంగా ఇండియా పేరుతో ఓ కూటమిని ఏర్పాటుచేశారు. ఈ కూటమికి వచ్చిన బాలారిష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఒకరు సై అంటే మరొకరు నై అనేవారు. కూటమిలో, కూటమి పార్టీల మధ్య అనైక్యత. ఆ సమయంలో బీజేపీ నుంచి ఇండీ కూటమి ఎదుర్కొన్న విమర్శలు అన్నీ ఇన్నీ కావసలు. పైగా పొత్తుల లెక్కలు తేలక.. కూటమి నుంచి ఒక్కో పార్టీ వెళ్లిపోతూ వచ్చింది. ఈ వరస చూసి 'సరిపోయిందిక' అని పెదవి విరిచారంతా. కాని, కూటమి ఓ జట్టుగా ఉండేలా చేయగలిగారు రాహుల్ గాంధీ. ఇక ప్రధాన ఘట్టం.. ఎన్నికల ప్రచారం. ఎలక్షనీరింగ్, క్యాంపైనింగ్‌లో బీజేపీని ఢీకొట్టడమంటే కూటమి కట్టడం కంటే టఫ్‌టాస్క్.

అప్పటికే, అయోధ్య అంశంతో దూసుకెళ్తోంది బీజేపీ. 'అబ్‌కీ బార్ 400 పార్' అంటూ దూకుడు మీదున్న బీజేపీకి.. అదే 400 నెంబర్‌తో చెక్ పెట్టాలనుకున్నారు. ఒకవేళ బీజేపీ కూటమికి గనక 400 సీట్లు వస్తే.. భారత రాజ్యాంగాన్నే మారుస్తారంటూ ప్రచారం మొదలుపెట్టారు. రిజర్వేషన్లు ఎత్తేయాలనే పాలసీ ఆర్‌ఎస్‌ఎస్‌ది కాబట్టి.. మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లనీ ఎత్తేస్తారని గట్టిగానే ప్రచారం చేశారు. ఇది బాగా వర్కౌట్ అయింది. ఎంతగా అంటే.. ప్రధాని మోదీ-అమిత్ షా జోడీ దీనిపై వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. తాము అధికారంలోకి వస్తే.. రాజ్యాంగాన్ని మార్చడం గానీ, రిజర్వేషన్లు ఎత్తేయడం గానీ ఉండబోదని చెప్పుకోవాల్సి వచ్చింది. అంటే.. బీజేపీని కొంత వరకు డిఫెన్స్‌లో పడేయగలిగారు రాహుల్. మరోవైపు, బీజేపీ ప్రచారాన్ని కూడా రాహుల్‌గాంధీ ధీటుగానే ఎదుర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజల ఆస్తులను పంచి పెడుతుందంటూ పెద్ద ఎత్తున దాడి చేసింది బీజేపీ. మహిళల మంగళసూత్రాలు కూడా మిగలవంటూ కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టారు. కాని, దానిపై చర్చ మరింత లోతుగా వెళ్లనీయకుండా డైవర్ట్ చేయగలిగారు. ఆ అంశంపై డ్యామేజ్ జరక్కుండా ఆపగలిగారు రాహుల్ గాంధీ. రాహుల్ గాంధీ దూకుడు కారణంగానే.. ఈ ఎన్నికల్లో సత్తా చాటగలిగింది కాంగ్రెస్. 2019లో కేవలం 52 ఎంపీ స్థానాలకే పడిపోయి.. చరిత్రలోనే ఘోరమైన ఓటమిని ఎదుర్కొంది. దేశంలో ఇక కాంగ్రెస్ పార్టీకి ఆశలు లేనట్టేనని అనుకున్నారంతా. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరింత పడిపోతుందని ఊహించారు. కూటమి కట్టినా సరే.. సెంచరీ మార్కును మాత్రమే దాటగలరని ఎగ్జిట్ పోల్స్ అన్నీ తేల్చి చెప్పాయి. కాని, రాహుల్‌గాంధీకి పూర్తి నమ్మకం. అవి ఎగ్జిట్ పోల్స్ కాదు.. మోదీ మీడియా పోల్స్ అంటూ అప్పుడే వాయిస్ రైజ్ చేశారు. తీరా ఫలితాలు వచ్చాక చూస్తే.. కాంగ్రెస్ 99 స్థానాలు గెలిచింది, కూటమికి ఏకంగా 234 ఎంపీ స్థానాలు వచ్చాయి. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 38 స్థానాల దూరంలో మాత్రమే ఆగారు. ఇక రాహుల్‌గాంధీ ఎదుర్కొన్న విమర్శల జడివాన అంతాఇంతా కాదు. ఉత్తరాదిన నిలబడలేక దక్షిణాదికి వెళ్లిపోయారంటూ బీజేపీ చేస్తున్న విమర్శలను సవాల్‌గా స్వీకరించారు. కేరళలోని వయనాడ్‌లో పోటీకి నామినేషన్ వేసిన తరువాత.. రాయ్‌బరేలీలో సైతం పోటీకి దిగారు. ఈసారి రెండు స్థానాల్లోనూ ఓటమి ఖాయం అని బీజేపీ ఎంత విమర్శించినా.. మొండిధైర్యంతోనే ఆ ఛాలెంజ్‌ను తీసుకున్నారు. పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల ఫలితాలతో రాహుల్‌గాంధీ బలమైన సంకేతాలు పంపించగలిగారు. ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలకి.



అందరూ ఒకే జట్టుగా నిలబడి కలబడితే.. కమలదళాన్ని ఎదుర్కోవచ్చనే దారి చూపించారు. నిన్నటి వరకు 'అది సాధ్యమేనా' అని అనుమానించిన వారికి కాంగ్రెస్ కూటమి సాధించిన విజయం కచ్చితంగా ఓ నమ్మకాన్నైతే కలిగించింది. అదే సమయంలో.. కాంగ్రెస్ నాయకత్వంపైనా.. ముఖ్యంగా రాహుల్‌గాంధీ లీడర్‌షిప్‌పైనా నమ్మకం పెరిగింది. కాంగ్రెస్ పార్టీని మాత్రమే కాదు.. కూటమిని సైతం ముందుండి నడిపించగలరన్న నమ్మకం సాధించగలిగారు రాహుల్‌గాంధీ. ఎందుకంటే.. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ఏమాత్రం ఊహించని ఫలితాలు వచ్చాయంటే కారణం రాహుల్‌గాంధీనే. అఖిలేశ్ యాదవ్ నాయకత్వంలోని సమాజ్‌వాదీ పార్టీతో కలిసి చేసిన సోషల్ ఇంజనీరింగ్ కారణంగానే.. బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీకి తగిలిన ఈ షాక్ కారణంగానే.. సొంతంగా అధికారంలోకి రాలేకపోయింది బీజేపీ. ఈ విషయంలో రాహుల్‌గాంధీ హండ్రెడ్ పర్సెంట్ సక్సెస్. మొత్తానికి ప్రధాన ప్రతిపక్ష నాయకుడి హోదాకు రాహుల్‌గాంధీనే కరెక్ట్ అని తనను తాను నిరూపించుకున్నారు. 2019లో పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్న రాహుల్‌గాంధీ.. పార్టీలో ప్రజాస్వామ్యబద్ధ ఎన్నికలు జరిపి మల్లికార్జున ఖర్గేకు బాధ్యతలు అప్పగించారు. ఇప్పుడు పార్టీని, కూటమిని ముందుండి నడిపించి.. అపోజిషన్ లీడర్‌కు కావాల్సిన అర్హతలన్నీ సాధించారు. అంతేకాదు, నరేంద్ర మోదీని ఎదుర్కోవడం అంత కష్టమేం కాదనే భావనను కూటమిలోని పార్టీలకు కల్పించగలిగారు రాహుల్ గాంధీ. కూటమిలోని మిత్రపక్షాల మధ్య.. తన మాటకు మరింత విలువ పెంచుకునేలా గట్టి ఫలితాలను సాధించి చూపించారు రాహుల్‌గాంధీ. ప్రస్తుతం.. పార్లమెంట్‌లో ఓ బలమైన నాయకుడిగా రాహుల్ గాంధీ ప్రొజెక్ట్ అయ్యారనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

# యుద్ధ ప్రాతిపదికన బ్యారేజీల మరమ్మతులు..

- ఎన్‌డీఎస్ రిపోర్టు ఆధారంగా పనులు - ఈ సీజన్‌కు నీరందించేలా కృషి
- తమ్మిడిహెట్టి తప్పకుండా నిర్మిస్తాం.. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**పెద్దపల్లి:** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల వద్ద మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్లు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లాలోని సుందిల్ల బ్యారేజీ వద్ద మరమ్మతు పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం నాసిరకంగా నిర్మించడం వల్ల మేడిగడ్డ బ్యారేజీ కుంగిన విషయం ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. ప్రాజెక్టు మరమ్మతులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, తాము అధికారంలోకి రాగానే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులకు ప్రాజెక్టును సందర్శించి ఎంత మేర డ్యామేజీ జరిగిందో పరిశీలించి ప్రాజెక్టు రక్షణ కోసం చేపట్టాల్సిన పనులపై రిపోర్టు ఇవ్వాలని కోరామన్నారు. ఎన్‌డీఎస్ అధికారులు ప్రాజెక్టును పరిశీలించి ఇంటీరియం రిపోర్టు అందజేశారన్నారు. వారి సూచన మేరకు 3 ఏజెన్సీలకు పనులు అప్పగించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేయాలని ఆదేశించామన్నారు. ఈ సీజన్‌కు నీరందించేలా పనులు చేపట్టామని, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన తప్పిదాలను తెలుసుకునేందుకు జస్టిస్ ఘోష్ కమిషన్ బ్యారేజీ సందర్శనకు వస్తుందన్నారు. తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తమ్మిడిహెట్టి ప్రాజెక్టు తప్పనిసరిగా నిర్మిస్తామన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తోపాటు పలు శాఖ అధికారులు, కాంగ్రెస్ ప్రజాప్రతి నిధులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.



# నరేంద్రుడికే ప్రధాని పీఠం..



**ఢిల్లీ:** భారతావనిలో హ్యాట్రిక్ ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. లోక్ సభ పక్ష నేతగా మోదీని ఎన్డీయే ఏకగ్రీవంగా ప్రకటించింది. ఢిల్లీలోని పాత పార్లమెంటు భవనంలో శుక్రవారం ఉదయం జరిగిన ఎన్డీయే ఎంపీల సమావేశంలో.. కూటమి అగ్రనేతలు తమ మద్దతును ప్రకటించారు. ఎన్డీయే పక్షనేతగా మోదీ పేరును రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనను అమిత్ షా, నితిన్ గడ్కరీ బలపరిచారు. ఈ రోజు రాత్రి 7 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఎన్డీఏ పక్ష నేతలు కలవనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని ఎంపీల సంతకాలతో కూడిన లేఖను అందజేయనున్నారు. ఇక.. ఉదయం 11.30 గంటలకు ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం ప్రారంభమైంది. అంతకుముందు బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. జూన్ 9వ తేదీన సాయంత్రం 6 గంటలకు భారత ప్రధానిగా మూడోసారి మోదీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎన్డీయే సమావేశానికి కూటమి నేతలు చంద్రబాబు, నితీశ్ కుమార్, పవన్ కల్యాణ్, అజిత్ పవార్ పాల్గొన్నారు. ఎన్డీయే పక్ష ఎంపీలు అందరూ హాజరయ్యారు. పేదల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని, ఈ అయిదేళ్లలోనే కాకుండా.. వచ్చే పదేళ్లలో క్వాలిటీ ఆఫ్ లైఫ్, గుడ్ గవర్నెన్స్‌ను అందిస్తామని హ్యాట్రిక్ ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఎన్డీయే పక్ష సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ గెలుపునకు కారణం కార్యకర్తలేనని, వారు రేయింబవళ్లు కష్టపడినదానికి ఫలితం దక్కిందన్నారు. అలాగే ఎన్డీయే పక్షాల కార్యకర్తలు కూడా తీవ్రంగా శ్రమించారన్నారు. మూడోసారి తనకు దేశప్రజలకు మరింత సేవ చేసే అవకాశం దక్కడం ఆనందంగా ఉందన్నారు. ఎన్నికలకు ముందే ఏర్పడిన ఏ కూటమి ఎన్డీయే లాగా విజయవంతం కాలేదన్నారు. ప్రభుత్వ ఏర్పాటునకు మెజారిటీ అవసరమైతే.. ప్రభుత్వాన్ని నడిపించడానికి అందరి సహకారం అవసరమన్నారు. క్రైస్తవులు ఎక్కువగా ఉన్న.. గోవా, ఈశాన్య రాష్ట్రాల్లోనూ సేవ చేసే అవకాశం దక్కిందన్నారు. తనపై నమ్మకం ఉంచి ఎన్డీయే పక్షనేతగా ఎన్నుకున్నవారందరికీ, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కల్యాణ్ అంటే పవనం కాదని%% సునామీ అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఎన్డీయే కూటమి సమావేశంలో జనసేనానితో పాటు టీడీపీ అధినేత చంద్రబాబును ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎన్డీయే పక్ష నేతగా ఎన్నికైన అనంతరం మోదీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు తమకు అతిపెద్ద బహుమతి ఇచ్చారన్నారు. ఏపీలో మనం

మిగతా 2లో

# ధాన్యం ఉత్పత్తిలో అగ్రగామిగా తెలంగాణ - మంత్రి తుమ్మల


**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ వేదికగా జరుగుతున్న ప్రపంచ వరి సదస్సును వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సులో భారత్ సహా 30 దేశాలు పాల్గొన్నాయి. శాస్త్రవేత్తలు, రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధులతోపాటు 250 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. భారత్‌లో వరిసాగు, ఉత్పత్తి, నాణ్యత, విదేశీ ఎగుమతుల పెంపుపై చర్చించనున్నారు. టెక్నాలజీ, మార్కెటింగ్, ఆహార భద్రత లక్ష్యాలుగా ఈ సదస్సులో మేధోమథనం జరుగనుంది. ఈ సంద ర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణ



కొత్తగా ఏర్పడిన రాష్ట్రమన్నా రు. ఇటీవలే దశాబ్ది ఉత్సవాలు జరుపుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో రైస్ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని వెల్లడించారు. తెలంగాణలో క్రమంగా ధాన్యం ఉత్పత్తి పెరుగుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.2 కోట్ల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి జరుగుతున్నదని పేర్కొన్నారు. ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు. అందరికీ ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.

# పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెంగళూరు కోర్టు బెయిల్!

- రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు వేసిన బీజేపీ నేతలు
- తమపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ పరువు నష్టం కేసు
- 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు
- ప్రతీ పనిలోనూ 40 శాతం కమీషన్ తీసుకుంటోందని ఆరోపించిన కాంగ్రెస్ అగ్రనేత



2లో

# నేడు .. రేపు హైదరాబాద్‌లో చేప ప్రసాదం పంపిణీ

- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో పంపిణీ
- అదనంగా 130 బస్సులు నడుపుతున్న ఆర్టీసీ
- చేప పిల్లలను సిద్ధం చేసిన మత్స్యశాఖ



2లో

# భారత్ బీచ్‌లకు వెళ్లండి.! మాల్దీవుల బ్యాన్‌పై ఇజ్రాయెల్ కౌంటర్..

2లో

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న విజయం..



**హైదరాబాద్:** నల్గొండ- వరంగల్- ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ గెలుపొందారు. మూడు రోజులుగా సాగిన కౌంటింగ్ ప్రక్రియలో.. మొదటి ప్రాధాన్యత, రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో బీజేపీ అభ్యర్థితో పాటు 43 మంది అభ్యర్థులు ఎలిమినేట్ అయ్యారు. చివరకు బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి కూడా ఎలిమినేట్ కావడంతో తీన్మార్ మలనాన్న విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓటులో మల్లన్నకు రాకేశ్ రెడ్డి గట్టి పోటీ ఇచ్చారు. అయితే, ముందు నుంచీ తీన్మార్ మల్లన్న ఆధిక్యం చూపించారు.

## పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి

# బెంగళూరు కోర్టు బెయిల్!

**బెంగళూరు:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. పరువు నష్టం కేసులో బెంగళూరు ప్రత్యేక కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. 2019–2023 పాలనలో రాష్ట్రంలోని అప్పటి బీజేపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని ఆయన విమర్శించారు. ప్రతీ పనిలోనూ 40 శాతం కమీషన్ తీసుకుంటోందని ఆరోపించారు. దీంతో రాహుల్ ఆరోపణలపై కర్ణాటక బీజేపీ నేతలు కోర్టును ఆశ్రయించారు. డీకే శివకుమార్, సిద్ధరామయ్య, రాహుల్ గాంధీసహా కాంగ్రెస్ నేతలు అప్పటి ఆ రాష్ట్ర సీఎం బసవరాజ్ బొమ్మై సహా తమ పార్టీ నేతలపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీజేపీ ప్రధాన కార్యదర్శి ఎస్ కేశవ్ ప్రసాద్ ఆ పార్టీ తరఫున పరువు నష్టం దావా వేశారు. '40 శాతం కమీషన్ ప్రభుత్వం'గా అభివర్ణిస్తూ పత్రికల్లో పెద్ద ఎత్తున ప్రకటనలు ఇప్పించారని తెలిపారు. వివిధ రకాల ఉద్యోగాలకు బీజేపీ 'రేటు కార్డులు' పెట్టిందంటూ హస్తం పార్టీ పోస్టర్లు అతికించి తమ పార్టీ పరువుకు భంగం కలిగించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇక ఈ కేసులో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు గత వారం న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ కేసులో సహ నిందితుడిగా ఉన్న రాహుల్ గాంధీని కోర్టులో హాజరుకావాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే నేడు న్యాయమూర్తి ఎదుట రాహుల్ విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బెంగళూరు ప్రత్యేక కోర్టు రాహుల్‌కు బెయిల్ మంజూరు చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 30వ తేదీకి వాయిదా వేసింది.

# నరేంద్రుడికే ప్రధాని పీఠం..

(ఎన్డీయే కూటమి) చారిత్రక విజయం సాధించామని చంద్రబాబు తనతో చెప్పారని గుర్తు చేసుకున్నారు. పవన్ కల్యాణ్ అంటే ఓ సునామీ అని అభివర్ణించారు. అలాంటి పవన్ మన సమక్షంలోనే ఉన్నారని, పవన్ కారణంగానే ఏపీలో ఎన్డీయే ఘన దేశ అభివృద్ధిలో సరికొత్త అధ్యాయం లిఖించామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. పార్లమెంట్ పాత భవనంలో ఎన్‌డిఎ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నడ్డా, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్ కల్యాణ్, జెడియు నేత నితీశ్ కుమార్, జెడిఎస్ కుమార్ కుమారా స్వామి పాల్గొన్నారు. ఎన్‌డిఎ పక్షనేతగా నరేంద్రమోడీని కూటమి నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మోడీ ప్రసంగించారు. ఎన్‌డిఎ పక్షనేతగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేసి తీరుతామని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా మనకుందని, గత పదేళ్లుగా సుపరిపాలన అంటే ఏంటో చూపించామని, ఈ కూటమి నేతలందరినీ చూస్తే సుపరిపాలన గుర్తుకు వస్తుందన్నారు. దక్షిణ భారత ప్రజల ఎన్‌డిఎను అక్కున చేర్చుకున్నారని, మరింత సంక్షేమం అందించే కూటమి మనకుందని, పేదరిక నిర్మూలనతోనే దేశాభివృద్ధి సాధ్యమని, అన్ని వ్యవస్థల్లో సాంకేతికత ప్రథమ స్థానంలో ఉందని మోడీ ప్రశంసించారు. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుందని, మన కూటమి భారత్ కు ఆత్మగా నిలుస్తుందని, ప్రభుత్వం ఏర్పాటు కావాలంటే సంఖ్యాబలం అవసరం అవుతుందని, దేశాన్ని నడపాలంటే సర్వసమ్మతం అవసరం అవుతుందని, 30 ఏళ్లుగా ఎన్‌డిఎ కూటమి ఉండటం సామాన్యమైన విషయం కాదని, దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. మనది అత్యంత విజయవంతమైన కూటమి అని, గత 30 ఏళ్లలో ఈ కూటమి దేశాన్ని మూడు సార్లు ఐదేళ్లు పాలించిందని, మరోసారి మరో ఐదేళ్ల పాలనకు ప్రజలు అవకాశమిచ్చారన్నారు.: భారతావనిలో హ్యాట్రిక్ ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. లోక్ సభ పక్ష నేతగా మోదీని ఎన్డీయే ఏకగ్రీవంగా ప్రకటించింది. ఢిల్లీలోని పాత పార్లమెంటు భవనంలో శుక్రవారం ఉదయం జరిగిన ఎన్డీయే ఎంపీల సమావేశంలో.. కూటమి అగ్రనేతలు తమ మద్దతును ప్రకటించారు. ఎన్డీయే పక్షనేతగా మోదీ పేరును రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనను అమిత్ షా, నితిన్ గడ్కరీ బలపరిచారు. ఈ రోజు రాత్రి 7 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఎన్డీఏ పక్ష నేతలు కలవనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని ఎంపీల సంతకాలతో కూడిన లేఖను అందజేయనున్నారు. ఇక.. ఉదయం 11.30 గంటలకు ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం ప్రారంభమైంది. అంతకుముందు బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. జూన్ 9వ తేదీన సాయంత్రం 6 గంటలకు భారత ప్రధానిగా మూడోసారి మోదీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎన్డీయే సమావేశానికి కూటమి నేతలు చంద్రబాబు, నితీశ్ కుమార్, పవన్ కల్యాణ్, అజిత్ పవార్ పాల్గొన్నారు. ఎన్డీయే పక్ష ఎంపీలు అందరూ హాజరయ్యారు. పేదల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని, ఈ అయిదేళ్లలోనే కాకుండా.. వచ్చే పదేళ్లలో క్వాలిటీ ఆఫ్ లైఫ్, గుడ్ గవర్నెన్స్‌ను అందిస్తామని హ్యాట్రిక్ ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఎన్డీయే పక్ష సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ గెలుపునకు కారణం కార్యకర్తలేనని, వారు రేయింబవళ్లు కష్టపడినదానికి ఫలితం దక్కిందన్నారు. అలాగే ఎన్డీయే పక్షాల కార్యకర్తలు కూడా తీవ్రంగా శ్రమించారన్నారు. మూడోసారి తనకు దేశప్రజలకు మరింత సేవ చేసే అవకాశం దక్కడం ఆనందంగా ఉందన్నారు. ఎన్నికలకు ముందే ఏర్పడిన ఏ కూటమి ఎన్డీయే లాగా విజయవంతం కాలేదన్నారు. ప్రభుత్వ ఏర్పాటునకు మెజారిటీ అవసరమైతే.. ప్రభుత్వాన్ని నడిపించడానికి అందరి సహకారం అవసరమన్నారు. క్రైస్తవులు ఎక్కువగా ఉన్న.. గోవా, ఈశాన్య రాష్ట్రాల్లోనూ సేవ చేసే అవకాశం దక్కిందన్నారు. తనపై నమ్మకం ఉంచి ఎన్డీయే పక్షనేతగా ఎన్నుకున్నవారందరికీ, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.పవన్ కల్యాణ్ అంటే పవనం కాదని సునామీ అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఎన్డీయే కూటమి సమావేశంలో జనసేనానితో పాటు టీడీపీ అధినేత చంద్రబాబును ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎన్డీయే పక్ష నేతగా ఎన్నికైన అనంతరం మోదీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు తమకు అతిపెద్ద బహుమతి ఇచ్చారన్నారు. ఏపీలో మనం (ఎన్డీయే కూటమి) చారిత్రక విజయం సాధించామని చంద్రబాబు తనతో చెప్పారని గుర్తు చేసుకున్నారు. పవన్ కల్యాణ్ అంటే ఓ సునామీ అని అభివర్ణించారు. అలాంటి పవన్ మన సమక్షంలోనే ఉన్నారని, పవన్ కారణంగానే ఏపీలో ఎన్డీయే ఘన విజయం సాధించిందని వివరించారు.శుక్రవారం (జూన్ 7) నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నరేంద్ర మోదీని ఎన్డీయే పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నరేంద్ర మోదీని ప్రశంసించారు. మీరు దేశానికి చాలా సేవ చేశారు, కానీ దేశ ప్రజలు గుర్తించలేకపోయారు. చాలా తక్కువ మెజార్టీ ఇచ్చారన్నారు. దీంతో మాటలు విన్న నరేంద్ర మోదీ భావోద్వేగానికి లోనయ్యారు. నితీష్ కుమార్ సైగల ద్వారా విపక్షాలను లక్ష్యంగా చేసుకుని, ఈసారి అక్కడక్కడా అందరూ ఏదో ఒక విజయం సాధించారు. చివరికి అందరూ ఓడిపోతారు. దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే ఒక్క మోదీతోనే సాధ్యమన్నారు నితీశ్ కుమార్.నరేంద్ర మోదీ దేశం మొత్తానికి సేవ చేశారని, ఇంకా ఏమైనా మిగిలి ఉంటే వచ్చేసారి, అన్ని రాష్ట్రాలకు పూర్తి చేస్తానన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని నితీష్ కుమార్ అన్నారు. 'ప్రధానమంత్రి పదవి కోసం మా పార్టీ జనతాదళ్ (యునైటెడ్) భారతీయ జనతా పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు నరేంద్ర మోదీకి సంపూర్ణ మద్దతు ఇస్తుంది.

10 ఏళ్లు ప్రధానిగా ఉన్న ఆయన మళ్లీ ప్రధాని కాబోతుండడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఐదేళ్ళు వారితో ఉంటాం, వారు ఏమి చేసినా, పోసినా చాలా బాగుంటుంది అని నితీశ్ కొనియాడారు.మీరు దేశానికి ఎంతో సేవ చేశారనీ, ఇంత జరిగిన తర్వాత ఇలా జరిగిందేంటన్నారు. అయినప్పటికీ ఈసారి మీకు ఈ అవకాశం వచ్చిందన్నారు నితీశ్. ఇక ప్రతిపక్షాలకు స్కోప్ ఉండదన్నారు నితీశ్. మోదీ పాలనలో దేశం చాలా పురోగమిస్తుందన్నారు.

ముఖ్యంగా బీహార్‌లో అన్ని పనులు పూర్తి అయ్యాయి. మిగిలి ఉన్నవి కూడా త్వరలోనే పూర్తి చేస్తాం, అందుకే మేము పూర్తిగా కలిసి ఉన్నామని నితీశ్ కుమార్ స్పష్టం చేశారు. మీ వెంటే ఉంటాం. దేశాన్ని ఎంత ముందుకు తీసుకెళ్తారు? మీరు వీలైనంత త్వరగా ప్రమాణ స్వీకారం చేయాలని మోదీకి నితీశ్ కుమార్ భరోసా ఇచ్చారు.

## నేడు .. రేపు, హైదరాబాద్‌లో చేప ప్రసాదం పంపిణీ

**హైదరాబాద్:** నేటితో మృగశిర కార్తె ప్రారంభం కావడంతో హైదరాబాద్‌లో చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధమైంది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో రేపు, ఎల్లుండి చేప ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మత్స్యశాఖ అవసరమైన చేప పిల్లలను సమకూరుస్తుండగా, దూర ప్రాంతం నుంచి వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.మరోవైపు తెలంగాణ ఆర్టీసీ అదనంగా 130 ప్రత్యేక బస్సులు నడుపుతోంది. చేప ప్రసాదం కోసం నగరానికి వచ్చే వారు ఇబ్బందులు పడకుండా వివిధ ప్రాంతాల నుంచి నేరుగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు బస్సులు నడుపుతోంది.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, కాచిగూడ రైల్వే స్టేషన్, జేబీఎస్, ఈసీఐఎల్, ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, దిల్‌సుఖ్‌నగర్, ఎన్జీవోస్ కాలనీ, మిథాని, ఉప్పల్, చార్మినార్, గోల్కొండ, రాంనగర్, రాజేంద్రనగర్, రిసాల బజార్, పటాన్‌చెరు, జీడిమెట్ల, కేపీహెచ్‌బీ, గచ్చిబౌలి నుంచి ఈ బస్సులు అందుబాటులో ఉంటాయి.

## ఆరు వారాలే యుద్ధం ఆపుతాం.!

# కాల్పుల విరమణపై నెతన్యాహు..



అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రతిపాదించిన కాల్పుల విరమణ ఒప్పందం అసంపూర్తిగా ఉందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. ఆరు వారాలే యుద్ధం ఆపుతామని, శాశ్వతంగా ఆపే ప్రసక్తే లేదని తెలిపారు. సోమవారం ఆయన పార్లమెంటు విదేశీ వ్యవహారాల రక్షణ కమిటీ ముందు కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. "మన షరతులను పక్కనపెట్టి కాల్పుల విరమణకు అంగీకరించామన్న వాదన సరికాదు" అని చెప్పారు. హమాస్ అంతం కూడా కాల్పుల విరమణలో భాగమేనని తెలిపారు. యుద్ధానికి సంబంధించిన మూడు లక్ష్యాలైన హమాస్ నాశనం, బందీల విడుదల, భవిష్యత్తులో గాజాతో ఎలాంటి ప్రమాదం లేకపోవడం నెరవేరకపోతే యుద్ధం ఆపే ప్రసక్తే లేదని కమిటీ సభ్యులకు స్పష్టం చేశారు. బైడెన్ ప్రతిపాదించిన కాల్పుల విరమణ ఒప్పందం అసంపూర్తిగా ఉందని నెతన్యాహు చెప్పారు. బందీల విడుదల కోసం ఆరు వారాలే యుద్ధం ఆపుతామనీ ఆ సమయంలో చర్చలు ఉంటాయనీ అన్నారు ఇంకా చాలా వివరాలు ఉన్నాయనీ వాటిని బైడెన్ వెల్లడించలేదనీ చెప్పారు. ఎప్పుడైనా యుద్ధాన్ని ప్రారంభించే హక్కు మనకు ఉంటుంది అని ఆయన తెలిపారు.

మరోవైపు సెంట్రల్ గాజాలో ఆదివారం రాత్రి ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 11 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని పాలస్తీనా ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. గాజాలో ఇజ్రాయెల్ సామూహిక హత్యాకాండకు పాల్పడుతోందంటూ అంతర్జాతీయ న్యాయస్థానంలో దక్షిణాఫ్రికా దాఖలు చేసిన కేసులో భాగస్వామి అయ్యేందుకు అనుమతి కోరుతూ 'పాలస్తీనా దేశం' పేరిట అధికారులు దరఖాస్తు పెట్టుకున్నారు. గాజాలో ఇజ్రాయెల్

సామూహిక హత్యాకాండకు పాల్పడుతోందంటూ అంతర్జాతీయ న్యాయస్థానంలో దక్షిణాఫ్రికా దాఖలు చేసిన కేసులో భాగస్వామి అయ్యేందుకు అనుమతి కోరుతూ 'పాలస్తీనా దేశం' పేరిట అధికారులు దరఖాస్తు పెట్టుకున్నారు. హమాస్ చెరలో బందీలుగా ఉన్న మరో నలుగురు మృతి చెందినట్లు ఇజ్రాయెల్ సైన్యం సోమవారం తెలిపింది. వీరిలో ఒక వ్యక్తి మృత దేహం గాజా

## ప్రెసిడెంట్ పోటీ నుంచి ట్రంప్ తప్పుకోవాలి

పోర్న్ స్టార్ స్టార్మీ డేనియల్స్‌కు 1.30 లక్షల డాలర్లు అక్రమంగా చెల్లించి, బిజినెస్ రికార్డులు తారుమారు చేసిన హష్ మనీ కేసులో న్యూయార్క్ కోర్టు డొనాల్డ్ ట్రంప్‌ను దోషిగా తేల్చటం.. అమెరికాలో చర్చనీయాంశం అయింది. ట్రంప్‌పై నమోదైన 34 తీవ్ర అభియోగాలన్నీ రుజువైనట్లు కోర్టు వెల్లడించింది. జూలై 11న న్యాయస్థానం తుది తీర్పు ఇవ్వడంతోపాటు శిక్ష ఖరారు చేయనుంది. ఈ వ్యవహారంలో ట్రంప్‌కు జైలు శిక్ష లేదా జరిమానా విధించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు చెబుతున్నారు.పోర్న్ స్టార్ స్టార్మీ డేనియల్స్‌కు 1.30 లక్షల డాలర్లు అక్రమంగా చెల్లించి, బిజినెస్ రికార్డులు తారుమారు చేసిన హష్ మనీ కేసులో న్యూయార్క్ కోర్టు డొనాల్డ్ ట్రంప్‌ను దోషిగా తేల్చటం.. అమెరికాలో చర్చనీయాంశం అయింది. ట్రంప్‌పై నమోదైన 34 తీవ్ర అభియోగాలన్నీ రుజువైనట్లు కోర్టు వెల్లడించింది. జూలై 11న న్యాయస్థానం తుది తీర్పు ఇవ్వడంతోపాటు శిక్ష ఖరారు చేయనుంది. ఈ వ్యవహారంలో ట్రంప్‌కు జైలు శిక్ష లేదా జరిమానా విధించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. శిక్ష పడినప్పటికీ.. మరో ఆరు నెలల్లో జరగబోయే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థిగా ట్రంప్ పోటీ చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అంచనా వేస్తున్నారు. అయితే డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష ఎన్నికల నుంచి తప్పుకోవాలని సగం మంది అమెరికన్లు అభిప్రాయపడినట్లు ఓ సర్వేలో తెలిసింది. హష్ మనీ కేసులో ట్రంప్‌ను కోర్టు దోషిగా ప్రకటించటం సరైందేనని సర్వేలో 50 శాతం అమెరికన్లు అభిప్రాయపడ్డారు.

## నీట మునిగిపోతున్న జకార్తా..

## కోటి మంది ప్రజల భవిష్యత్ ప్రశ్నార్థకం ..

## కొత్త రాజధాని నిర్మాణం



ఇండోనేషియా రాజధాని జకార్తాలో నివసించే ప్రజల సమస్య మాత్రం భిన్నం. ఈ నగరంలో నివసించే ప్రజల కాళ్ల కింద భూమి ఏటా 25 సెంటీమీటర్ల చొప్పున నెమ్మదిగా కుంగిపోతుంది. నగరంలోని కొన్ని ప్రాంతాలు చాలా వేగంగా మునిగిపోతున్నాయి. వీటిని రక్షించడం అసాధ్యం. జకార్తాలో దాదాపు 10.6 మిలియన్ల ఇళ్లు సముద్రం లోపల కలిసిపోయే దశలో ఉన్నాయి. సమస్య రోజురోజుకూ పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో నగరంలో నివాసితుల ఇళ్లను.. తమ దేశ రాజధానిని ప్రభుత్వం రక్షించగలదా అనే ప్రశ్న తలెత్తుతుంది?ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు ఏదో ఒక సమస్యతో పోరాడుతూనే ఉన్నాయి. కొన్ని దేశాల్లో ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది.. మరికొన్ని దేశాల్లో అంతర్గత భద్రత ప్రమాదంలో పడింది..కొన్ని దేశాలు నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి, ఉద్యోగవకాశాలు కల్పించలేక కొన్ని దేశాలు సమస్యను ఎదుర్కొంటున్నాయి. అయితే ఇండోనేషియా రాజధాని జకార్తాలో నివసించే ప్రజల సమస్య మాత్రం భిన్నం. ఈ నగరంలో నివసించే ప్రజల కాళ్ల కింద భూమి ఏటా 25 సెంటీమీటర్ల చొప్పున నెమ్మదిగా కుంగిపోతుంది. నగరంలోని కొన్ని ప్రాంతాలు చాలా వేగంగా మునిగిపోతున్నాయి. వీటిని రక్షించడం అసాధ్యం. జకార్తాలో దాదాపు 10.6 మిలియన్ల ఇళ్లు సముద్రం లోపల కలిసిపోయే దశలో ఉన్నాయి. సమస్య రోజురోజుకూ పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో నగరంలో నివాసితుల ఇళ్లను.. తమ దేశ రాజధానిని ప్రభుత్వం రక్షించగలదా అనే ప్రశ్న తలెత్తుతుంది?

ఈ సమస్యను పరిష్కరించడానికి ఇండోనేషియా ప్రభుత్వం తన రాజధానిని నుసంతారాకు మార్చాలని యోచిస్తోంది. నుసంతారా నగరం జకార్తాకు ఉత్తరాన 1,400 కిమీ దూరంలో ఉంది. కొత్త రాజధాని నగరాన్ని నిర్మించే ప్రాజెక్టుకు దాదాపు 35 బిలియన్ డాలర్లు ఖర్చు అవుతుందని.. 2035 నాటికి ఇది పూర్తవుతుందని నివేదిక ద్వారా తెలుస్తోంది. ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో కూడా ఆగస్టు 2019లో పునరావాస ప్రణాళికను ఆమోదించారు.జకార్తా గత పదేళ్లలో రెండున్నర మీటర్ల మేర భూమి సముద్రంలోకి పోయింది. అయితే నీటిపై ఉన్న ఈ నగరం నిర్మాణ పనులు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి. నగరం దిగువ నుండి 13 నదులు ఉద్భవించాయి. మరోవైపు ఈ నగరం సముద్రం చుట్టూ ఉంది. దీని కారణంగా నగర భూమి చిత్తడి నేలగా ఉంది. అంతేకాదు వరదల కారణంగా నగరంలోని చాలా ప్రాంతాలు తరచుగా నీటిలో మునిగిపోతూ ఉంటాయి. అంతేకాకుండా భూగర్భ జలాలు క్షీణించడంతో ఇక్కడ తీవ్రమైన సమస్య నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు.ఇండోనేషియాలోని ప్రతిష్టాత్మక టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ అయిన 'బాండూంగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ'లో 20 ఏళ్లుగా జకార్తా భూమిలో మార్పుపై అధ్యయనం చేస్తున్న హ్యారీ ఆండ్రెస్.. మాట్లాడుతూ 2050 నాటికి ఇది చాలా తీవ్రమైన సమస్యగా మారుతుందని అని చెప్పారు. ఉత్తర జకార్తాలో 95% శాతం వాటా భూమి నీట మునిగిపోతుంది. అలాగే ప్రపంచంలోని అన్ని తీరప్రాంత నగరాల మునిగిపోయే రేటు కంటే జకార్తా మునిగిపోయే రేటు రెండింతలు ఎక్కువ అని చెప్పారు. అయితే ఈ సమస్య జకార్తాకు మాత్రమే పరిమితం కాదని.. సెమరాంగ్ (ఇండోనేషియా), బ్యాంకాక్ (థాయ్‌లాండ్), యోకోహామా (జపాన్) మెక్సికో సిటీలు కూడా ఇలాంటి ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. జకార్తాలో నివసించే ప్రజలకు నీటి లభ్యత పెద్ద సమస్యగా మారింది. నీటి సరఫరా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. నీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రజలు భూగర్భజలాలపై ఆధారపడవలసి ఉంటుంది. అయితే ఇక్కడ భూగర్భ జలాలను వెలికితీస్తే భూమి మునిగిపోతుంది. అయితే జకార్తాలో స్థానిక ప్రజలకు అలాగే పరిశ్రమలు భూ గర్భజలాలను నియమాలను అతిక్రమించి ఉపయోగిస్తున్నారు. అవును ఈ నగర ప్రజలు సాధారణం కంటే ఎక్కువ నీటిని తీసుకుని వినియోగిస్తున్నారు. నుసంతారా బోర్నియోలో ఉంది. ఇది ప్రపంచంలోని అతిపెద్ద ద్వీపాలలో ఒకటి. ద్వీపంలో దాదాపు మూడు వంతులు ఇండోనేషియా భూభాగం కాగా.. మిగిలిన భాగం మలేషియా, బ్రూనైకి చెందినది. బిజినెస్ ఇన్‌సైడర్ నివేదిక ప్రకారం ప్రెసిడెంట్ విడోడో నుసాంటారా నిర్మాణాన్ని ప్రారంభించడానికి సుమారు 100,000 మంది కార్మికులను పంపారు. నిర్మాణ పురోగతిలో భాగంగా ఈ కార్మికుల సంఖ్య తర్వాత 150,000.. 200,000 మధ్య పెరిగింది. 2022 నుండి ప్రభుత్వ సౌకర్యాలు, ఇతర కార్యాలయాల నిర్మాణం ప్రారంభించేందుకు వీలుగా అడవిలో రోడ్ల నెట్‌వర్క్‌ను నిర్మించినట్లు ప్రాజెక్ట్ వెబ్‌సైట్ చూపిస్తుంది. ఇండోనేషియా కంటే ముందే బ్రెజిల్, నైజీరియా వంటి దేశాలు తమ రాజధానిని మార్చుకున్నాయి. అయితే, జకార్తా విషయంలో వాతావరణ సంక్షోభం దీనికి ప్రధాన కారణం. నీటిమట్టం పెరగడం వెనుక భూగర్భ జలాలు విపరీతంగా దోచుకోవడమే కారణమని, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.

## భారత్ బీచ్‌లకు వెళ్లండి.!

## మాల్దీవుల బ్యాన్‌పై ఇజ్రాయెల్ కౌంటర్..

పాలస్తీనా భూభాగంలోని హమాస్ మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తుంది. ఈ క్రమంలో పాలస్తీనా గడ్డపై సాధారణ పౌరులు కూడా సమిధలుగా మారుతున్నారంటూ అనేక దేశాలు ఇజ్రాయెల్ ను నిరసిస్తున్నాయి. ఈ క్రమంలో, ఇజ్రాయెల్ పౌరులు తమ దేశంలో పర్యటించడంపై మాల్దీవులు నిషేధం విధించింది. అయితే, మాల్దీవుల ప్రభుత్వ నిర్ణయానికి ఇజ్రాయెల్ అదిరిపోయే కౌంటర్ ఇచ్చింది. పాలస్తీనా భూభాగంలోని హమాస్ మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తుంది. ఈ క్రమంలో పాలస్తీనా గడ్డపై సాధారణ పౌరులు కూడా సమిధలుగా మారుతున్నారంటూ అనేక దేశాలు ఇజ్రాయెల్ ను నిరసిస్తున్నాయి. ఈ క్రమంలో, ఇజ్రాయెల్ పౌరులు తమ దేశంలో పర్యటించడంపై మాల్దీవులు నిషేధం విధించింది.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.



ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.

పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## ఎంపీ కడియం కావ్య ని మార్యద పూర్వకంగా కలిసిన ఎన్.ప్రవీణ్ రావు



**తొలి అక్షరం/పెద్దవంగర,జూన్7:** వరంగల్ ఎంపీ కడియం కావ్య భారీ మెజారిటీ తో గెలిచిన సందర్భంగా వడ్డెకొత్తపల్లి మాజీ సర్పంచ్, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు శుక్రవారం శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్,రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ తంగేళ్లపల్లి మల్లికార్జున చారి,మాజీ వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్,దండుగల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రగొర్ల రమేష్, కుమ్మరి రామ్మూర్తి,బారాజు ఉపేందర్,చట్టు యాకన్న, బొల్లు స్వామి,పాక అనిల్,బొల్లు అరుణ్,వెల్మ బీరన్న, సోమారపు పరుశురాములు,బండారి రాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మూడు ఆవులు మృతి



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్7:**గాలి దుమారానికి విద్యుత్ వైర్ తెగి కింద పడటంతో విద్యుత్ వైరు తగిలి విద్యుత్ షాక్ తో ఒక గేదే,మూడు ఆవులు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామానికి చెందిన మేకల యాలాద్రి  చెందిన గేదె రేఖ రామారావు తురక వెంకన్న బానోత్ హరి సింగ్ చెందిన మూడు ఆవులు గ్రామ శివారులో మేత కు వెళ్ళగా గత రాత్రి భారీగా వీచిన గాలులకు విద్యుత్ స్తంభం వైరు తెగి కింద పడటం తో విద్యుత్ వైర్ తగిలి పశువులు అక్కడికక్కడే మృతి చెందాయి వీటి విలువ సుమారు రెండున్నర లక్షల రూపాయలు విలువ ఉంటుందని బాధితులు తెలిపారు.విద్యుత్ షాక్ పశువులు మృతి చెందడం తో మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ సంఘటన స్థలాన్ని సందర్శించి  నష్టపోయిన బాధితులకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించే విధంగా కృషి చేయనున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ తెలిపారు.

## కాంపాటి రమేష్ భౌతికయానికి నివాళు లర్పించిన సిపిఎం పార్టీ శ్రేణులు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్7:**గత నెల 31వ తేదీన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందిన సిపిఎం గ్రామ నాయకులు కాంపాటి రమేష్ మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న సిపిఎం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు,సిపిఎం మండల సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను,రమేష్ బౌతికని సందర్శించి భౌతికాయంపై ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ...రమేష్ పుట్టిన దగ్గర నుంచి చనిపోయేంతవరకు ఎత్తిన ఎర్రజెండా దించకుండా ఎర్ర జెండా బాటలో పయనించాడని ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దొడ్డ లింగస్వామి,పద్మనాభుల సుధాకర్,సీనియర్ నాయకులు కాంపాటి బాబురావు,చల్లా వెంకటేశ్వర్లు, రామనబోయిన రవి,బింగి రమేష్,తుళ్లూరు నాగేశ్వరావు,నెర్సుల వెంకటేశ్వర్లు,వశ పొంగు వీరన్న, దొండేటి నిర్మల్ రావు,డి.సురేష్,పప్పుల ప్రసాద్,పప్పుల ఉపేందర్,చావగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకంతో గ్రామాలు ఆర్థిక అభివృద్ధి

### -సాయి స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ అడప శిరీష



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్7**స్థానిక సాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాబాడు సహకారంతో తొర్రూర్ మండలంలోని కంటేపాలెం పత్తేపురం మడిపల్లి గ్రామాలలో నాబార్డు సహకారంతో సాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గొర్రెల పెంపకం పైన ఏడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో గొర్రెల సంరక్షణ వాటి అభివృద్ధిలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తల పైన శిక్షణ ఇవ్వడం జరిగినది.అనంతరం శిక్షణ పొందిన మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా గొర్రెలకు లోను సౌకర్యం కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును నాబార్డ్ అందిస్తుందని సాయి స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ అడప శిరీష తెలిపినారు.శిక్షణ పొందిన మహిళలకు గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి గ్రాస్ కటింగ్ మిషన్స్ ని పంపిణీ చేయడం జరిగినది.ఈ శిక్షణా కార్యక్రమంలో సుమారుగా 120 మంది మహిళలు శిక్షణ పూర్తి చేసినట్లుగా వారు తెలియజేసినారు.రానున్న రెండు నెలల్లో చీప్ రీడింగ్ సొసైటీ మహిళలతో తొర్రూర్ క్లస్టర్ లో నాణ్యమైనటువంటి మాంసం ఉత్పత్తులను ఏర్పాటు చేస్తున్నట్టు ఈ సందర్భంగా వారు తెలియజేసినారు.తొర్రూర్ క్లస్టర్ లోని ప్రజలకు నాణ్యమైనటువంటి మాంసాన్ని అందించనున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో సాయి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ మంగళపల్లి సైదులు,శిక్షణ పొందిన మహిళలు,ఆయా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం లో పాల్గొన్న పంచాయతీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సదానందం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్7:**ప్రభుత్వాలు నూతనవిద్య సంవత్సర ప్రారంభాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని బడిబాట కార్యక్రమాన్ని,ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుంది. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పేద మధ్య తరగతి పిల్లలకు ఉచిత విద్య భోజనం పుస్తకాలు దుస్తువులు వివిధ సదుపాయాల యొక్క అనేక విషయాలను ప్రభుత్వం ద్వారా, అందించబడుతున్న అనేక వసతుల గురించి తల్లిదండ్రులకు తెలియజేస్తూ వారి పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించే కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వర్తించడం జరుగుతుంది.అలాగే ఈసారి ఈ కార్యక్రమం కాస్త ఎలక్షన్ ల వల్ల లేటుగానే ప్రారంభమైందని చెప్పవచ్చు అలాగే కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు నెక్కొండ చుట్టుపక్కల ప్రాంతంలోన బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా నెక్కొండ గ్రామ పంచాయితీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సదానందం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమమును గ్రామములోని ప్రతి ల్లిదండ్రులు ఈ అవకాశం ను ఉపయోగించుకొని మీ పిల్లలను మన గ్రామములోని ఉన్న వివిధ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్,ఉపాధ్యాయులు ఐలయ్య బాలికల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ,అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు,గ్రామ పంచాయితీ సిబ్బంది,ఐకెపి సిబ్బంది,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీలో కి చేరిన నాయకులు

### -పంచాయతీ,మున్సిపల్ ఎన్నికల్లో(బీజేపీ)తరఫున యువతకు పెద్ద ఎత్తున అవకాశం కల్పిస్తాం

### -డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**తొలి అక్షరం/చెన్నారావుపేట(నర్సంపేట),జూన్7:** పట్టణంలోని 3వార్డ్ వల్లబ్ నగర్ కు చెందిన యువకులు,మహిళలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నుండి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో గాని,నర్సంపేట నియోజకవర్గంలో గాని యువతకు కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నది.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేస్తామని,ఎలాంటి మచ్చలేని సేవా దృక్పక%శీ% కలిగి ఉండేవారిని ప్రజా ప్రతినిధులు గా తయారు చేస్తామని నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి లో క్రియా శీలక పాత్ర పోషిస్తామని తెలియ జేయడం జరిగింది.

అదేవిధంగాపార్టీలో చేరిన తప్పెట్ల సతీష్ మాట్లాడుతూ.. నర్సంపేట పట్టణంలో పార్టీని బలోపేతం చేయడానికి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచడానికి అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు వెళ్తామని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహా రాములు,మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు 4వ వార్డ్ కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్,3వ వార్డు కౌన్సిలర్ బానోత్ వీరన్న, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూర్ సందీప్, యువ మోర్చా నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ కొంకిసా విగ్నేష్ గౌడ్,బూత్ అధ్యక్షులు నాగేందర్, ఠాకూర్ ప్రతిక్ష సింగ్,చిలువేరు అన్వేష్,కుసుమ భవాని శంకర్,సోషల్ మీడియా నర్సంపేట ఇన్చార్జ్ సామల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ పక్ష నేతగా ఎకగ్రీవంగా మోడీ నియామకం

### -మూడోసారి ప్రధాని కాబోతున్న మోడీకి శుభాకాంక్షలు

### -బుల్లెట్ కృష్ణ నాయక్ బీజేపీ మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు



**తొలి అక్షరం/మానుకోట,జూన్7:**ఢిల్లీ పార్లమెంట్ పాత భవనంలో పార్లమెంట్ పక్ష నేతను ఎన్నుకునే కార్యక్రమంలో బీజేపీ పక్షనేతగా ఎన్డీఏ పక్షనేతగా పార్లమెంట్ పక్షనేతగా ప్రధాని నరేంద్ర మోడీ పేరును ఎన్డీఏ కూటమి నేతలందరి సమక్షంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రవేశ పెట్టగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా,నితిన్ గడ్కరి,చంద్రబాబు నాయుడు,చిరాగ్ పాశ్వన్,పవన్ కళ్యాణ్ మొదలైన కూటమి నేతలు ఆమోదించారు.ఎన్నికైన ఎన్డీఏ ఎంపీ అభ్యర్థులు అందరు కరతాల ధ్వనులతో మోడీ మోడీ నినాదాలతో మద్దత్తు తెలిపి ప్రధాని నరేంద్ర మోడీని ఎన్డీ ఏ పక్ష నేతగా పార్లమెంటరీ పార్టీ పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సందర్భంగా బుల్లెట్ కృష్ణ నాయక్ బీజేపీ మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు శుభాకాంక్షలు తెలియజేసారు.వరుసగా మూడో సారి ఎన్డీఏ పక్ష నేతగా మోడీని ఎన్నుకునందుకు కూటమి నాయకులకు ఎంపీ లందరికి కృష్ణ నాయక్ ధన్యవాదములు తెలియజేసారు.ఈ సందర్భంగా ప్రజలందరికి కూడా కృష్ణ నాయక్ శుభాకాంక్షలు తెలియజేసారు.ప్రజల్లో నమ్మకం కూడగట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తర్వాత కూడా 100 సీట్లను సాధించలేకపోయింది.సెంచరీ కూడా కొట్టని కాంగ్రెస్ పార్టీ ఫలితాల తర్వాత సంబరాలు చేసుకోవడం వెర్రితనానికి పరాకష్ట.2014,2019,2024 మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన సీట్లు బిజెపి గెలిచిన అత్యల్ప సీట్ల సంఖ్య 240 కన్నా తక్కువ అని కృష్ణ నాయక్ గుర్తుచేశారు.ప్రజల ఆశీస్సులలతో వికసిత్ భారత్ విశ్వగురు భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్ లక్ష్యంగా ప్రధాని మోడీ పరిపాలన ఉండబోతున్నదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ బుల్లెట్ కృష్ణ నాయక్ మీడియాతో పంచుకున్నారు.

## పచ్చిరొట్ట జీలుగ విత్తనాల కుంభకోణం పై విజిలెన్స్ అధికారులచే విచారణ చేపట్టాలి

### -తొర్రూర్ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్7:**బినామీ రైతుల పేర్ల మీద తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ఇష్టారాజ్యంగా క్వింటాలకొద్దీ జీలుగ విత్తనాలు అమ్ముకుంటున్న వ్యాపారస్తులపై విచారణ చేపట్టి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని కాచేస్తూ దళారిలతో  బ్లాక్ దొంగ ఇస్తున్న షాపు యజమానులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతును కాపాడుకున్నాం కాంగ్రెస్ వచ్చింది కష్టాలు మొదలైనవి అని ఎద్దేవా చేశారు  తొర్రూర్ మండలంలో వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీపై మూడు ఆగ్రో షాపులకు ఒక పిఎసిఎస్ సంఘానికి జీవుల విత్తనాలు రైతులకు అందజేయడానికి ప్రభుత్వం నుండి సరఫరా  చేసింది, రైతులు పచ్చి రొట్ట ఎరువు క్రింది  జీలుగ విత్తనాలను దుక్కిలో చల్లుటకు  ఆగ్రోస్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారులు తెలుపగా రైతులు వెళ్ళగా జీలుగు విత్తనాలు అయిపోయినాయి అని  ఆగ్రోస్ యజమానులు చెప్పడంతో రైతులు  బిక్కుబిక్కుమంటూ నిరాశతో వెళ్లి పోయారు, తీర ఆరాతీయగా తొర్రూరు మండలానికి  500 వందల క్వింటాల జీలుగ విత్తనాలు 1666 బస్తాలు,ఇంచుమించుగా 20 లక్షల రూపాయల విలువగల విత్తనాలు ఆంధ్రా ప్రాంతానికి చెందిన రామకృష్ణ అనేదళారీతో ఈ దందా జరిగిందని దానిపైన స్థానిక జెడ్పిటిసి,జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతులు అందరం కలిసి తొర్రూర్ డివిజన్  వ్యవసాయ శాఖ అధికారి, తొర్రూర్ మండల స్పెషల్ ఆఫీసర్ కే శోభన్ బాబుకి రైతుల పక్షాన వినతిపత్రం ఇస్తూ ఆగ్రోస్ కేంద్రాల పైన ఫెర్టిలైజర్ షాపుల పైన సమగ్ర విచారణ జరిపి అవినీతి, అక్రమాలకు పాల్పడిన పాల్పడిన వ్యవసాయ శాఖ,    ఆగ్రోస్ కేంద్రాల పైన తగిన చర్య తీసుకొని డిమాండ్ చేశారు.మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ అంకూస్, కౌన్సిలర్ ఎనమనేని శ్రీనివాస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి పిఏ సిఎస్ డైరెక్టర్  జనార్దన్ రాజు బీఆర్ఎస్ నాయకులు లేగల వెంకటరెడ్డి పల్లె సర్వయ్య  టికు నాయక్  దరావత్ బాలు నాయక్ రాయి శెట్టి వెంకన్న  గోసంగి భాస్కర్  ఎర్రం రాజు ఆవుల ఉపెందర్ జాటోతు సురేష్ పులిపాటి సోమలింగం శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ పరిహార్ సేవ సొసైటీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్7:**తొర్రూర్ పట్టణంలోని లయన్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ  12వ వార్షిక సమావేశంలో పాల్గొని నూతన కమిటీని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సి రెడ్డి ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రెడ్డి  సంక్షేమ పరిహార్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఉమ్మడిగా యొక్క రెడ్డి పరిహార సంఘం ఆదర్శంగా నిలవాలని నూతన కమిటీని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తోరూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి  రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదండి అచ్చిరెడ్డి హనుమాన్ల దేవేందర్ రెడ్డి సతీష్ రెడ్డి భాస్కర్ రెడ్డి అదేవిధంగా రెడ్డి సంఘం కుటుంబ సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన టాస్క్ పోర్స్ ఏడిఏ



**తొలి అక్షరం/పినపాక,జూన్7:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలొ గల ఎరువుల దుకాణాలలో శుక్రవారం అశ్వరావుపేట టాస్క్ పోర్స్ వ్యవసాయ శాఖ ఏడిఏ అఫ్జల్ బేగం తనిఖీలు నిర్వహించారు.ఎరువుల దుకాణ యజమానులు నకిలీ విత్తనాలు అమ్మినట్టయితే వారిపై కఠిన చర్యలు తీసుకొని లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు.రైతులందరూ కూడా లైసెన్సు కలిగిన దుకాణంలోనే విత్తనాలు,ఎరువులు,పురుగుమందులు  కొనాలని తెలిపారు.ప్రతి రైతు కూడా  వారు కొనుగోలు చేసిన  ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలని అన్నారు.  ఈ కార్యక్రమంలో మణుగూరు డివిజన్ ఏవో రామశివరావు,కరకగూడెం ఏవో చటర్జీ,వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు కొమరం లక్ష్మణరావు, రమేష్, ప్రశాంత్,అనిల్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ జ్యోతి అందుతుంది-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/పినపాక,జూన్7:**ఎన్నికల కోడ్ ముగియడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారందరికీ నేటి నుండి లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.శుక్రవారం ఆయన మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మాట్లాడారు..200 యూనిట్లు లోపు విద్యుత్ వినియోగదారులకు  జీరో బిల్లులు ప్రభుత్వం జారీ చేస్తుందని,అర్హులైన పేదలు అందరికీ  పార్టీలకతీతంగా ప్రజాప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వెనకడుగు వేసేది లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విమర్శలను ప్రజలు పెడచెవిన పెట్టారని,చక్రం తిప్పుతానన్న నేతలను జీరో చేశారన్నారు

# ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులకు సేవా పతకాలు





### -భవిష్యత్తులో మరిన్ని పతకాలను సాధించాలి

### -ఐపీఎస్ సీపీ అవినాష్ మహంతి

**తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూన్7:** సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో విధినిర్వహణలో ఉత్తమ సేవలను కనబరిచిన పోలీసు సిబ్బంది సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఐపీఎస్ చేతులమీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., మాట్లాడుతూ...ముందుగా సేవా పతకాలను అందుకున్న పోలీస్ సిబ్బందిని అభినందించారు.ప్రజా రక్షణ,విధి నిర్వహణలో అసమాన్యమైన ప్రతిభను కనబరిచిన పోలీస్ సిబ్బందిని గుర్తించడానికి ప్రతీ సంవత్సరం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సేవా పతకాలను అందజేస్తాయన్నారు.2023 సంవత్సరానికి గాను ఉత్తమ ప్రతిభ కనబరిచిన సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో 75 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు అందజేసినట్టు తెలిపారు.వీటిలో మహోన్నత సేవా పతకాలు%-%3,ఉత్తమ సేవా పతకాలు%-%18, మరియు సేవా పతకాలు%-%54 మందికి అందజేసినట్టు వివరించారు.ఈ పతకాలు అందుకున్న వారిలో కానిస్టేబుల్ నుంచి డీసీపీ ర్యాంక్ వరకూ ఉన్నారు. ఉత్తమ సేవా పతకాలు అందుకున్న వారిలో రోడ్ సేఫ్టీ డీసీపీ ఎల్ సి నాయక్,బాలానగర్ లా అండ్ ఆర్డర్ ఏసీపీ హనుమంత రావు ఉన్నారు.భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకితభావంతో మంచి ప్రతిభ కనబర్చి,ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలన్నారు.అలాగే పోలీసు శాఖకు మంచి పేరు ప్రతిష్ఠలు వచ్చేలా విధులు నిర్వహించాలన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించి, మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.పతకాలు అందుకోవడం వల్ల సిబ్బందిలో ఉత్సాహం పెరుగుతుందన్నారు.తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తారన్నారు.ఇతర సిబ్బంది కూడా పతకాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డి.జోయెల్ డేవీస్,ఐపీఎస్,డీసీపీ క్రైమ్స్ కె.నరసింహ, డీసీపీ ఎకనామిక్ అఫైర్స్ వింగ్ కె.ప్రసాద్,ఉమెన్,చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, ఎస్‌బి డీసీపీ సాయిశ్రీ,డీసీపీ రోడ్ సేఫ్టీ ఎల్ సి నాయక్,ఎస్ఓటి డీసీపీ డి.శ్రీనివాస్, ఏడీసీపీ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ జెవిఎస్‌కె షమీర్,ఇతర ఏడీసీపీలు,ఏసీపీలు,ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే

### మురికి కుపంగా మారిన మూడవ వార్డు

### -విషజీవులతో సహవాసం..పట్టింపు లేని ప్రత్యేక అధికారి

తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్7:



గత రెండు సంవత్సరాల నుండి చినుకు చినుకు పడితే అక్కడ చిత్తడిగామారి ప్రజల ఇబ్బందులు అంత ఇంతాకాదు వివరాల్లోకి వెళ్ళితే నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామంలోని మూడవ వార్డు దుస్థితి అంతఇంత కాదు వర్షంపడినా కుళాయిల నీళ్లు బయటకు వదిలిన బజారులో నీరు నిల్వ చేయబడి బురదగా మారి దోమలతో చిన్న, పెద్దలు అందరు అనేక అవస్థలు పడుతు రోగాల బారినపడుతున్నమని వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకగత రెండు సంవత్సరాల క్రితం ఇదేవార్డులో సీసీ రోడ్డునిర్మాణం చేపట్టగా సిసీ రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీలు నిర్మాణ చేపట్టక పోవడంతో డ్రైనేజీ మురికి నీరు రోడ్డు మీదికి చేరి అపరిశుభ్రంగా మారడంతో ప్రజలు ఇబ్బందులుఎదురవుతున్నాయి. వర్షానికి కురిసిన నీరు పొవడానికి కల్వర్టు నిర్మాణ చేపట్టకుండగానే సిసి రోడ్డు చేపట్టారని వెరసి (పూర్తిగా పోయకుండా)కావడంతో ప్రయాణించే వాహనాలకు, జనాలకుప్రమాదకరంగా మారిందని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిని ఎన్నిసార్లు గ్రామస్థాయి అధికారులకు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోవడంచాలా బాధాకరమని అసలు గ్రామాన్ని పట్టించుకునే అధికారైన ప్రజా ప్రతినిధులైన ఉన్నారా అనే అనుమానం ప్రజల్లోకలుగుతుందివార్డు ప్రజలు ఆ ందోళన వ్యక్తం చేస్తూ న్నారు .ఎన్నికలప్పుడు హడావుడితో జెండాలు పట్టుకొన ప్రచారాలు నిర్వహించే నాయకులకు ఇది కనపడలేదా గ్రామ ప్రత్యేక అధికారి చొరవ తీసుకొని అసంపూర్తిగా వున్న రోడ్డు నిర్మాణం పనులను పూర్తి చేయాలని స్థానిక యువకుడు షేక్ యాకుబ్ పాషా సంబంధిత అధికారులను కోరుతున్నాడు.

## దశ దిన కర్మలకు బియ్యం వితరణ



**తొలి అక్షరం/పినపాక,జూన్7:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోదెం వీరయ్య,పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో పినపాక మండలం మల్లారం గ్రామానికి చెందిన నల్ల శాంత గత కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణం తో మరణించగా ఆ నిరుపేద కుటుంబానికి తన వంతు సహాయం గా దశదిన కర్మలకు 25 కేజీల బియ్యం వితరణగా అందించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు జాడి రాంబాబు,కొమరం వెంకటేశ్వర్లు,సాయి,చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు నక్సల్స్ హతం

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ జిల్లాలో శుక్రవారం భద్రతా దళాల ఎదురుకాల్పులలో ఐదుగురు నక్సలైట్లు మరణించగా ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. గోబెల్ గ్రామ సమీపంలోని ఒర్చా అటవీ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు జరిగినట్లు పోలీసులు తెలిపారు. నారాయణ్‌పూర్, కొడగావ్, దంతెవాడ, బస్తర్ జిల్లాలకు చెందిన నొలీపెల .ఇలంలా కి.కంవః గాకెండచ ఇండొ టిబెటన్ బార్డర్ పోలీసుకు చెందిన 45వ బెటాలియన్‌తో కూడిన ఉమ్మడి భద్రతా దళం నక్సల్స్ కోసం కూంబింగ్ జరిగినపుడు ఈ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయని పోలీసులు తెలిపారు. కాల్పుల పోరు ఆగిపోయిన అనంతరం పోలీసులు వెళ్లి చూడగా యూనిఫారాలలో ఉన్న ఐదుగురు నక్సలైట్ల మృతదేహాలు కనిపించాయని వారు చెప్పారు. వారి నుంచి కొన్ని ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనను కలుపుకుంటే ఈ ఏడాదిలో ఇప్పటివరకు రాష్ట్రంలో భద్రతా దళాల ఎదురుకాల్పులలో మరణించిన నక్సల్స్ సంఖ్య 122కి చేరుకుంది.

## వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఏం చేస్తుంది, వ్యాధుల నిర్మూలనలో దాని పాత్ర ఏంటి, విమర్శలేంటి?

ఆరోగ్య సంక్షోభం ఏర్పడినప్పుడల్లా, ప్రపంచవ్యాప్తంగా దేశాలు, ఆరోగ్య నిపుణులు, సాధారణ ప్రజలు చూసేది ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) వైపే.అందరికీ మెరుగైన ఆరోగ్యాన్ని అందించడం, “ప్రతి ఒక్కరికీ, ప్రతిచోటా సురక్షితమైన, ఆరోగ్యకరమైన జీవితం.” అందించడానికి కృషి చేయడం తమ లక్ష్యమని డబ్ల్యూహెచ్ఓ చెబుతుంది.1948లో స్థాపించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రధాన కార్యాలయం స్విట్జర్లాండ్‌లో ఉంది.ఐక్యరాజ్యసమితి (యూఎన్)లో భాగమైన డబ్ల్యూహెచ్ఓకు, ప్రపంచ ప్రజల ఆరోగ్యం, బాగోగులను చూడటం లక్ష్యం.వ్యాధుల నిర్మూలనలో డబ్ల్యూహెచ్ఓ పని చేస్తుంది.పొగ తాగడం కొన్ని దేశాల్లో నిషేధం, అక్కడ ఎలా అమలు చేస్తున్నారంటే....31 మే 2024

**ఎంపాక్స్ వ్యాధి ఏంటి? ఇది మళ్లీ ఎందుకు విజృంభిస్తోంది?**

డబ్ల్యూహెచ్ఓలో 194 సభ్య దేశాలు ఉన్నాయి. ఈ సంస్థ టీకా ప్రోగ్రామ్‌లతోపాటు అనేక హెల్త్ ప్రాజెక్టులలో పాల్గొంటుంది.అత్యవసర ఆరోగ్య పరిస్థితులను ఎదుర్కోవడంలో ప్రజలకు సహాయం చేస్తుంది. వారి ఆరోగ్య సంరక్షణ అంశాలలో వివిధ దేశాలకు సహకారం అందిస్తుంది.

ఆహార భద్రత, ఔషధ ప్రయోగాలకు సంబంధించిన విధానాలు, చికిత్సల ధ్రువీకరణ మొదలైన వాటిపై మార్గదర్శకాలను రూపొందించడంలోనూ కృషి చేస్తుంది.ఇది తనకు కావాల్సిన నిధులను, విరాళాలను సభ్య దేశాల నుంచి సేకరించుకుంటుంది.గత సంవత్సరం దీని బడ్జెట్ సుమారు 56 వేల కోట్ల రూపాయలు.2017 నుంచి దీనికి ఇథియోపియా మాజీ అగ్ర దౌత్యవేత్త, ఆరోగ్య శాఖ మంత్రి టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ నేతృత్వం వహిస్తున్నారు.గాజా వంటి కల్లోలిత ప్రాంతాలలోని ప్రజలకు డబ్ల్యూహెచ్ఓ సహకారం అందిస్తుంది.ప్రకృతి వైపరీత్యాలు, మానవ సంక్షోభాలు, మహమ్మారి వంటి అత్యవసర ఆరోగ్య పరిస్థితులను అధిగమించడానికి డబ్ల్యూహెచ్ఓ జాతీయ ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుంది.అభివృద్ధి చెందుతున్న దేశాలలో, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి డబ్ల్యూహెచ్ఓ, వారి సొంత దేశంలోని ప్రజలకు శిక్షణ ఇచ్చి నర్సులు, ఆరోగ్య కార్యకర్తలను తయారు చేస్తుంది.ఇది ప్రజా విధానాలను తెలియజేసే, ప్రభావితం చేసే ప్రధాన వ్యాధులకు సంబంధించిన డేటాను, ఫ్యాక్ట్ షీట్‌లను ప్రచురిస్తుంది.హెపటైటిస్: మొత్తం కేసులలో 11 శాతం భారత్‌లోనే.. అసలేమిటీ వ్యాధి, ఎందుకొస్తుంది, చికిత్స లేదా?డబ్ల్యూహెచ్ఓ కార్యక్రమాలలో అంటువ్యాధులు, అంటువ్యాధులుకానివి, మానసిక ఆరోగ్య పరిస్థితులపై నిఘా, నివారణ, రోగ నిర్ధరణ, చికిత్స ఉన్నాయి.డబ్ల్యూహెచ్ఓ అనేక ప్రపంచ ఆరోగ్య కార్యక్రమాలకు నేతృత్వం వహించడం ద్వారా వ్యాధుల నిర్మూలనకు కృషి చేస్తుంది.ఉదాహరణకు, 1974లో, డబ్ల్యూహెచ్ఓ విస్తృతంగా రోగనిరోధకత కార్యక్రమం )ప్రారంభించింది. మొదట, ఈ కార్యక్రమం క్రింది ఆరు వ్యాధుల నిర్మూలన కోసం ప్రపంచవ్యాప్తంగా పిల్లలకు టీకాలు వేయడం లక్ష్యంగా పెట్టుకుంది. అవి:

**డిఫ్తీరియా**
**పెర్టుసిస్ (కోరింత దగ్గు)**
**ధనుర్వాతం (డీపీటీ)**
**పోలియో**
**తట్టు**
**క్షయవ్యాధి**

## బడిబాట కార్యక్రమం లో పాల్గొన్న పంచాయతీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సదానందం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్7:** ప్రభుత్వాలు నూతనవిద్య సంవత్సర ప్రారంభాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని బడిబాట కార్యక్రమాన్ని,ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుంది. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పేద మధ్య తరగతి పిల్లలకు ఉచిత విద్య భోజనం పుస్తకాలు దుస్తువులు వివిధ సదుపాయాల యొక్క అనేక విషయాలను ప్రభుత్వం ద్వారా, అందించబడుతున్న అనేక వసతుల గురించి తల్లిదండ్రులకు తెలియజేస్తూ వారి పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించే కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వర్తించడం జరుగుతుంది.అలాగే ఈసారి ఈ కార్యక్రమం కాస్త ఎలక్షన్ ల వల్ల లేటుగానే ప్రారంభమైందని చెప్పవచ్చు అలాగే కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు నెక్కొండ చుట్టుపక్కల ప్రాంతంలోన బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా నెక్కొండ గ్రామ పంచాయితీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సదానందం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమమును గ్రామములోని ప్రతి ల్లిదండ్రులు ఈ అవకాశం ను ఉపయోగించుకొని మీ పిల్లలను మన గ్రామములోని ఉన్న వివిధ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్,ఉపాధ్యాయులు ఐలయ్య బాలికల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ,అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు,గ్రామ పంచాయితీ సిబ్బంది,ఐకెపి సిబ్బంది,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపు పట్టుభద్రుల గెలుపు పట్టుభద్రులకు ధన్యవాదాలు

### -మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్7:** నల్గొండ,ఖమ్మం,వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కౌంటింగ్ మూడు రోజుల పాటు హోరా హోరీగా సాగింది.ఈ పోరులో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపొందారు.ప్రజల గొంతుకగా ఉన్న మల్లన్నకు పట్టుభద్రులు,నిరుద్యోగులు,మేధావులు,కాంగ్రెస్ శ్రేణులు పట్టం కట్టారు.ఈ గెలుపు పట్టుభద్రుల గెలుపు అని కాంగ్రెస్ మండల నాయకులు పోట్ల కిరణ్ అన్నారు.మల్లన్న ఇలాగే విజయాలు సాధించుకుంటూ గొప్ప పదవులు పొందాలని ప్రజల కష్టసుఖాలలో ప్రజా గొంతుకై నిత్యం తోడుండాలని ఆకాంక్షించారు.మల్లన్న అభిమానుల నడుమ తీన్మార్ స్టెప్పులతో సంబరాలు జరుపుకున్నారు.

## కొనకంచి శ్రీనివాస్ కి ఘననివాళులు అర్పించిన టిడిపి శ్రేణులు

### -ఖమ్మం పార్లమెంటు ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్7:** ెలుగుదేశం వీరభిమాని ఖమ్మం నగరం కొనకంచి శ్రీనివాస్ అనారోగ్యం తో అకాల మరణం చెందిన విషయం తెలిసి విజయనగర్ కాలనీ లోని వారి స్వగృహంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను తెలుగుదేశం ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్,లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు,తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రధినిది చుండూరి రాజరాజేశ్వరి,పాలడుగు క్రిష్ణ ప్రసాద్,దొడ్డా క్రిష్ణారావు, కార్ణాటి అశ్వనీకుమార్ తదితరులు పరామర్శించారు.

## తిన్మార్ మల్లన్న గెలుపు కోసం శ్రమించీన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,పట్టభద్రులకు కృతజ్ఞతలు

### -తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్7:** కాంగ్రెస్ పార్టీ మిత్రా పార్టీలు బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం శ్రమించీన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పట్టభద్రులకు తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకొన్న నిర్ణయానికి కట్టుబడి ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అడ్డంకులూ ఎన్ని వచ్చీన వాటిని ఎదర్కోనీ తీన్మార్ మల్లన్న గెలుపు పోందారని, తీన్మార్ మల్లన్న గెలుపు కోసం నిరంతరంగా శ్రమీంచిన రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎడిటోరియల్

# ఎఎన్‌సికి ఎదురుదెబ్బ




మూడు దశాబ్దాల పాటు దక్షిణాఫ్రికాలో తిరుగులేని రాజకీయ శక్తిగా ఉన్న ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్‌సి)కి మొదటిసారి ఎదురు దెబ్బ తగిలింది. గతవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 112 ఏళ్ల చరిత్ర కలిగిన ఎఎన్‌సి ఓటింగ్ బలం 57 శాతం నుండి ఒక్కసారిగా 40 శాతానికి పడిపోయింది. శ్వేతజాతి దురహంకార పాలన నుంచి దక్షిణాఫ్రికాను 1994లో విముక్తి చేయడంలో వీరోచిత పాత్ర పోషించిన నెల్సన్ మండేలా నేతృత్వంలోని పార్టీ కమ్యూనిస్టులు, కార్మిక సంఘాలతో కలసి దేశాన్ని ప్రజాతంత్ర విప్లవ మార్గంలో పరివర్తన సాగిస్తామని ప్రతిన బూనింది. నెల్సన్ మండేలా, ఎంబెకి నాయకత్వంలో ఎఎన్‌సి కొన్ని విజయాలు సాధించింది. ఆ తరువాత వచ్చిన జాకబ్ జుమా అవినీతి ఆరోపణలతో 2018లో అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవడం, ఆ తరువాత వచ్చిన రమాఫోసా ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడంలో వైఫల్యం ఆపార్టీ ప్రస్తుత స్థితికి ఒక కారణమైతే, ఎఎన్‌సిని ఎలాగైనా అధికారం నుంచి తొలగించాలని సామ్రాజ్యవాద శక్తులు మరీ ముఖ్యంగా అమెరికా సాగిస్తున్న కుట్రలు, కుతంత్రాలు మరో కారణం. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, పేదరికం, హింసాత్మక నేరాలపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి ని గ్రహించి సకాలంలో దిద్దుబాటు చర్యలు చేపట్టడంలో ఎఎన్‌సి నాయకత్వం సమర్థవంతంగా వ్యవహరించ లేకపోయింది. ఎఎన్‌సిలో భాగ స్వాములుగా ఉన్న కమ్యూనిస్టులు, కాంగ్రెస్ ఆఫ్ సౌతాఫ్రికా ట్రేడ్ యూనియన్స్ (కొసాటు) చేసిన హెచ్చరికలను ఎఎన్‌సి నాయకత్వం పరిగణనలోకి తీసుకున్నా ఈ పరిస్థితి వచ్చేది కాదు. 400 స్థానాలున్న పార్లమెంటులో కనీస మెజార్టీకి 201 స్థానాలు అవసరం కాగా, ఎఎన్‌సికి పోలైన ఓట్ల దామాషా ప్రకారం 159 స్థానాలే వచ్చాయి. దీంతో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు అనివార్యమైంది. ఇప్పుడు సంకీర్ణ భాగస్వాముల కోసం చర్చలు సంప్రదింపులు జరుపుతోంది. రమాఫోసాను అధ్యక్ష పదవి రేసు నుంచి తప్పిస్తే సంకీర్ణంలో చేరతామని ఎంకె వంటి పార్టీలు షరతు పెడుతున్నాయి. ఇటువంటి షరతులను అంగీకరించేది లేదని ఎఎన్‌సి నాయకత్వం స్పష్టం చేయడంతో చర్చల ప్రక్రియ ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్న చందంగా సాగుతోంది. 21.81 శాతం ఓట్లతో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచిన డెమొక్రాటిక్ అలయెన్స్ (డిఎ)తో పొత్తును కమ్యూనిస్టులు, కొసాటు వ్యతిరేకిస్తున్నాయి. అమెరికా సామ్రాజ్యవాదుల ప్రోత్సాహం, శ్వేత జాతి నిధులతో నడిచే జాన్ స్టీన్ హుస్సేన్ నాయక త్వంలోని మితవాద డెమొక్రటిక్ అలయన్స్ (డిఎ)ని చేర్చుకోవడం కన్నా భావసారూప్యత కలిగిన జాకబ్ జుమా, జులియన్ మలేమాల నేతృ త్వంలోని పార్టీలను కలుపుకోవ డం మంచిదని కొందరు సూచిస్తున్నారు. అవినీతి ఆరోపణలతో 2018లో అధ్యక్ష పదవి నుంచి తొలగించబడిన జుమా నేతృత్వంలోని ఎంకెపి 14.58 శాతం ఓట్లతో మూడో పెద్ద పార్టీగా నిలవగా, ఎఎన్‌సి యూత్ లీగ్‌కు ఒకప్పుడు నాయకత్వం వహించిన జులియస్ మలేమా నేతృత్వంలోని ఎకనమిక్ ఫ్రీడమ్ ఫైటర్స్ (ఇఎఫ్ఎఫ్) పార్టీ 9.52 శాత ఓట్లతో నాలుగవ స్థానంలో నిలిచింది.ఆర్థిక స్థిరత్వం, ఉపాధి, మౌలిక సదుపాయాల ఆధునీకరణ తదితర హామీలతో అధికారంలోకి వచ్చిన రమాఫోసా ఆరేళ్లలో అనేక ఎత్తుపల్లాలు చూశారు. డి-డాలరైజేషన్‌ను వ్యతిరేకించడం, గాజాలో ఇజ్రాయిల్ యుద్ధ నేరాలను వ్యతిరేకిస్తూ అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె)లో పోరాడటం, రష్యా, చైనాలతో మైత్రిని పెంపొందించు కుంటూ శ్వేతజాతి దురహంకారానికి వ్యతిరేకంగా ఎఎన్‌సి తీసుకున్న దృఢమైన వైఖరి అంతర్జాతీయంగా ఆ దేశ ప్రతిష్టను పెంచింది. అయితే, దేశీయంగా శ్వేతజాతీయుల ఆర్థిక పెత్తనం ద్రవ్యోల్బణం 9.3 శాతానికి, పేదరికం 62 శాతానికి పెరగడం, తాగునీరు, విద్యుత్ కొరత వంటివి ఇబ్బందికరంగా మారాయి.ప్రస్తుతానికి అందరి దృష్టి దేశంలో ఏం జరుగుతుందనే దానిపైనే ఉంది. ఎన్ని లోపాలు ఉన్నప్పటికీ దక్షిణాఫ్రికా ప్రయోజనాలను పరిరక్షించగలిగే సత్తా కలిగిన శక్తిగా ఎఎన్‌సి ఇప్పటికీ ఉన్నది. దక్షిణాఫ్రికా ఆర్థిక వ్యవస్థను తిరిగి అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన దిద్దుబాటు చర్యలు చేపట్టడం, మిత్రులను కలుపుకునిపోవడంపై ఎఎన్‌సి ప్రధానంగా దృష్టి సారించాలి. దక్షిణాఫ్రికాను పీడిస్తున్న సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ విధానాలతో ముందుకు సాగాలి.

# కూటమి చేయవలసిందేమిటి?




'ఇండియా' కూటమి ప్రధాని నరేంద్ర మోడీకి పగ్గాలు వేయటం వరకు మంచిపనే చేసింది. కాని అంతటితో పొంగిపోక 2029 ఎన్నికల నాటికి తన అజెండా ఏమిటో నిర్ణయించుకుని ఆ ప్రకారం వ్యవహరించినట్లయితే మాత్రమే ఉపయోగం ఉంటుంది. లేనట్లయితే, రాగల అయిదేళ్లలో తమ ప్రస్తుత విజయం ఈ విధంగానే నిలవగలదని గాని, ఈ బలం ఇదే విధంగా ఆటోమేటిక్‌గా పెరుగుతుందని గాని హామీ లేదు. అంతేకాదు. ప్రస్తుతం తగిలిన ఎదురు దెబ్బల నుంచి మోడీ, బిజెపి, సంఘ్‌పరివార్‌లు పాఠాలు నేర్చుకొనబోవని గాని, పొరపాట్లను సరిదిద్దుకుని 2029 నాటికి తిరిగి పుంజుకోవని కూడా హామీ లేదు. అందువల్ల 'ఇండియా' కూటమి పార్టీలు ప్రస్తుతం ఉత్సాహోద్వేగాల నుంచి కొద్ది కాలానికి తేరుకున్న తర్వాత ఏమి చేయగలవన్నది కీలకమైన ప్రశ్న.మోడీకి పాఠం చెప్పి, కూటమికి కొంత ప్రోత్సాహం ఇచ్చిన దేశ ప్రజలు అటు ఆయన దిద్దుబాట్లను, ఇటు కూటమి తన గత వైఫల్యాలకు చేసుకునే దిద్దుబాట్లను కూడా జాగ్రత్తగా గమనిస్తారు. ప్రజలు మోడీ సీట్లను తగ్గించి కూటమి సీట్లనయితే పెంచారు గాని, మోడీని పూర్తిగా తిరస్కరించటమో, కూటమి పూర్తిగా ఆమోదించటమో చేయలేదన్నది గమనించవలసిన విషయం. అంకెల వివరాలు, హెచ్చుతగ్గులు ఎట్లున్నా అంతిమంగా తేలేది మోడీ ప్రభుత్వం వరుసగా మూడవసారి ఏర్పడుతుండటం. యథాతథంగా అది ఒక ఘనతేనని అంగీకరించక తప్పదు. అదే విధంగా, మోడీ పదేళ్ళ పాటు పాలించి ఇంతటి యాంటీ ఇన్‌కంబెన్సీని మూటగట్టుకున్నా, ఇన్నిన్ని పార్టీలు కూటమిగా ఏర్పడి కూడా స్వంత మెజారిటీ సాధించలేకపోయాయి. కాంగ్రెస్ అయితే మిత్ర పక్షాల మద్దతుతో అయినా 100 సీట్లకు చేరలేకపోయింది. ఇవన్నీ కూటమి వైఫల్యాలని కూడా అంగీకరించక తప్పదు. మోడీ 2014 లో అధికారానికి వచ్చిన పదేళ్ళ తర్వాత పరిస్థితి ఇది. అనగా, 2029 వరకు మరొక అయిదేళ్ళు కలిపి మొత్తం 15 సంవత్సరాల స్థితి ఇదన్నమాట. కాంగ్రెస్‌కు గాని, దాని మిత్ర పక్షాలకు గాని ఇది సాధారణమైన అనుభవం కాబోదు.విషయం ఏమంటే, పైన అనుకున్నట్లు, కాంగ్రెస్ పార్టీ, 'ఇండియా' కూటమి సమయాన్ని వృథా చేయకుండా తమ విధానాలు ఏమిటో ఉమ్మడిగా చర్చించి నిర్ణయించుకోవాలి. అవి పూర్తి ప్రజానుకూలంగా ఉండాలి. వాటిని ఇప్పటి నుంచే నిరంతరం ప్రజలలోకి దేశమంతటా తీసుకు వెళ్ళాలి. మరొక స్థాయిలో, కూటమి ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో వాటిని నిజాయితీతో, పట్టుదలగా అమలు జరుపుతూ, తమ పరిపాలన బిజెపి కన్న, ఎన్‌డిఎ కన్న ఏ విధంగా మెరుగైనదో ఆయా రాష్ట్రాల ప్రజలతో పాటు మొత్తం దేశానికి రుజువు పరచాలి.అది చూసి, ఎన్‌డిఎ రాష్ట్రాల ప్రజలు కూడా తమ పట్ల ఆకర్షితులయేట్లు చేసుకోవాలి. అంతేతప్ప, మోడీ ఇపుడు విఫలమైనట్లు 2029 నాటికి మరింత విఫలమై తీరగలరని, అపుడు అధికారం దానంతట అదే, మిగల పండిన పండువలే చెట్టుపై నుంచి రాలి తమ దోసిట పడగలదనే ధోరణిని రానివ్వకూడదు.ఇదంతా ఇంత దీర్ఘంగా అనుకోవటానికి రెండు ముఖ్యమైన కారణాలున్నాయి. ఒకటి, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తన దీర్ఘ కాలపు లోపాలను ఎంత కాలం గడిచినా సరిదిద్దుకోవటం లేదు. ఆ పార్టీకి సంబంధించి విధానపరమైన, పరిపాలనా పరమైన, నైతికతాపరమైన, సంస్థాగతమైన, నాయకత్వపరమైన లోపాలు అనేకం ఉన్నాయి. అవి ఏళ్ళ తరబడిగా ఎటువంటు దిద్దుబాట్లు లేక ఇంకా పేరుకుపోతూ వస్తున్నాయి. ఇదంతా చాలదన్నట్లు పార్టీ నాయకత్వం బలహీనంగా మారింది. ఈ పరిస్థితులన్నింటి ఫలితంగానే కాంగ్రెస్ అత్యధిక రాష్ట్రాలతో పాటు జాతీయ స్థాయిలోనూ అధికారం కోల్పోతున్నది. ఈ ధోరణి మొదలైన తర్వాత కూడా ఆ పార్టీ మేల్కొనలేదు.సుమారు 15 సంవత్సరాల కిందట సోనియా గాంధీ అప్పటికి గల సుమారు తొమ్మిది మంది కాంగ్రెస్ ముఖ్యమంత్రులతో చింతన్ బైఠక్ సమావేశం ఒకటిని నిర్వహించారు. తమ రాష్ట్రాల పరిపాలన ఆదర్శవంతంగా సాగాలని, ఆ తీరుపై నివేదికలను తరచు ఎఐసిసికి పంపాలని, వాటిపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వాలకు తగు సూచనలు చేయగలమని చెప్పారు. అది ఒక కొత్త పద్ధతి కాగలదని, అందువల్ల అనేక ఉపయోగాలు ఉండగలవని కాంగ్రెస్ వాదులతో పాటు దేశ ప్రజలకు కూడా ఆశాభావం కలిగింది. ఆ ప్రణాళిక అమలై ఉంటే ఎట్లుండేదో గాని కొద్ది కాలానికే అది మూలనపడిపోయింది. దీనంతటిని బట్టి అర్థమయేదేమిటి? కాంగ్రెస్ కేవలం స్వయంకృతమైన వివిధ వైఫల్యాల కారణంగానే 2014, 2019, 2024 లలో వరుసగా మూడు సార్లు అధికారానికి రాలేకపోయింది. ఈసారి సీట్లు 99కి పెంచుకోగలిగామని, మోడీ జోరును అరికట్టామని అల్ప సంతోషంతో సంబరాలు చేసుకోవచ్చుగాక. అందులో తప్పుందని కాదు. మనుషులు అల్ప సంతోషాన్నయినా అనుభవించి తమకు తాము ధైర్యం చెప్పుకోవలసిందే. కాని, అక్కడి నుంచి బయలుదేరి భవిష్యత్తు గురించి ఆలోచించటం అంతకన్న ముఖ్యం. ఆ పని చేయగలరా అన్నది ప్రజలు గమనించవలసిన విషయం. నిజానికి వారికి ఈ స్పృహ 2014 లోనే కలగవలసింది. 2019 నుంచి కొనసాగవలసింది. అది జరిగితే, తమ ఏలుబడిలో గల కర్నాటక, తెలంగాణలలో సీట్లు ఈ విధంగా పరిమితమయేవి కాదు.తాము 'ఇండియా' కూటమి పేర ఇన్ని పార్టీలను వెంట చేర్చుకుని వాటిపై ఆధారపడి కొన్ని సీట్లు తెచ్చుకోవలసిన విధిలేని స్థితి ఎదురయేది కాదు. కాంగ్రెస్ పార్టీ 2004, 2009లో యుపిఎ పేరిట కూటమి ప్రభుత్వాలను ఏర్పాటు చేసినప్పుడు తమది పూర్తి పైచేయిగా ఉండేది. కాని ఇపుడు అందుకు భిన్నంగా, 'ఇండియా' కూటమి పార్టీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసిన దుస్థితిలో ఉన్నారు. అనగా, కాంగ్రెస్ భవిష్యత్ ప్రయాణం సుదీర్ఘమైనది అన్న మాట. ఇండియా వంటి వైవిధ్యతతో కూడిన వర్ధమాన దేశానికి బిజెపి వంటి మతతత్వ మితవాద పార్టీ గాక, కాంగ్రెస్ వంటి మధ్యే మార్గ, ఉదారవాద పార్టీ అవసరమని చెప్పాలి. ఆ పార్టీ స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి అదే పద్ధతిలో రూపొందుతూ రావటం తెలిసిందే. కాని అంతటి గొప్ప స్థితిని, అవకాశాన్ని ఆ పార్టీ చేజేతులా కోల్పోవటం పైన చెప్పుకున్న పలు విధాలైన స్వీయ వైఫల్యాల వల్లనే.ఫలితాల వివరాలు వస్తుండగా అర్థమవుతున్నది, మోడీ ఆర్థిక విధానాల వల్ల జీవితాలు ఛిన్నాభిన్నమవుతున్న పేదలు, దిగువ మధ్య తరగతి వారు, గ్రామీణులు 2014, 2019 కి భిన్నంగా ఈసారి ఎక్కువగా మోడీకి వ్యతిరేకంగా ఓటు చేశారు. ఎగువ తరగతుల వారు, పట్టణ వాసులు ఎక్కువగా ఆయన పట్ల మొగ్గు చూపారు. గత రెండు ఎన్నికలలో పేదలు, దిగువ మధ్య తరగతివారు బిజెపికి, మోడీ మతతత్వానికి ఓటు చేయడానికి నిపుణులు సబ్ ఆల్టర్న్ కమ్యూనలిజం అనే పేరు పెట్టారు. అనగా, మతతత్వం దిగువ తరగతులలోకి వ్యాపించడమన్న మాట. ఆ ధోరణి కొనసాగితే ప్రమాదకరంగా మారి ఫాసిస్టు ధోరణికి అవకాశం ఏర్పడగలదనే భయాలు వ్యక్తమయ్యాయి.దకాని ఈ వ్యాప్తి తాత్కాలికమని, ప్రజలకు అంతిమంగా తమ జీవిత స్థితిగతులు ప్రధానం కాగలవని ఈ ఎన్నికలు రుజువు చేశాయి. ఇందులో కాంగ్రెస్‌కు, 'ఇండియా' కూటమికి సైతం పాఠాలున్నాయి. దాని బట్టి వారు అన్నింటికన్న ప్రధానంగా గ్రహించవలసింది, తాము 1990ల నుంచి మొదలుకొని మన్మోహన్ సింగ్ కాలం వరకు అనుసరించిన ఆర్థిక విధానాలలో తగు సవరణలు చేసుకోవటం. ఆ విధానాలను ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్‌లు అంతర్జాతీయ, జాతీయ వ్యాపార వర్గాల ప్రయోజనాల కోసం ఉపదేశించాయన్నది ఎప్పుడో స్పష్టమైంది. అయినా కాంగ్రెస్ ప్రభుత్వాలు వాటిని విచక్షణ లేకుండా గుడ్డిగా ఆచరించి, ప్రజలను నష్టపరిచి, వనరులను యథేచ్ఛగా ఆ వర్గాలకు అప్పగిస్తూ, ధనిక పేద తారతమ్యాలను పెంచుతూ, నిరుద్యోగాన్ని పెంచుతూ, వ్యవసాయాన్ని, చిన్న రైతులను కునారిల్ల జేస్తూపోయారు. అందుకే కాంగ్రెస్ వివిధ వర్గాలకు దూరమై బలం కోల్పోతూ వచ్చింది. కనుక, ఆ పార్టీ గాని, 'ఇండియా' కూటమి గాని, తమ తక్కిన లోపాల కన్న ముందుగా సవరించుకోవలసింది ఆర్థిక విధానాలను. వారు తిరిగి వెనుకటి ప్రజాదరణ పొందటానికి అది మొదటి అడుగు కాగలదు.

# కాంగ్రెస్‌కు దక్కిన ప్రతిపక్ష హోదా

మన లోక్‌సభలో 543 స్థానాలున్నాయి. అందులో కనీసం 55 సీట్లు గల పార్టీకి సభలో ప్రతిపక్ష హోదా లభిస్తుంది. అయితే గత పదేళ్ల బిజెపి పాలన ప్రతిపక్షం లేకుండానే గడిచింది. 2014 ఎన్నికల్లో రెండో పెద్ద పార్టీ అయిన కాంగ్రెస్‌కు 44, అదే పార్టీకి 2019లో కేవలం 52 స్థానాలు మాత్రమే వచ్చాయి. అందువల్ల ఈ పదేళ్ల కాలం బిజెపికి ఎదురు లేకుండా పోయిం ది. దాని ఫలితాన్ని దేశం అనుభవించింది. నోట్ల రద్దు, ఆర్టికల్ 370 తొలగింపు, పౌరసత్వ సవ రణ చట్టం, ట్రిపుల్ తలాక్, ఇడబ్ల్యుఎస్ కోటా ఆమోదం, జిఎస్‌టి.. ఇలా ఎన్నో బిల్లులు అడిగే వారు లేక బిజెపి సభ్యుల హర్షాతిరేకాలు, బల్లపై చరుపులతో ఆమోదం పొందాయి. ఈసారి కాంగ్రెస్‌కు 99 సీట్లు వచ్చినందు వల్ల ఆ పార్టీకి అధికారిక ప్రతిపక్ష హోదా లభిస్తుంది.ఎన్నికల ఫలితాల అనంతరం ప్రధాని మోడీ తనదైన ధోరణిలో తొణకకుండా గంభీరంగా మాట్లాడినా ఆ సమావేశంలో పాల్గొన్న భాజపా నేతల ముఖాల్లో తగ్గిన సీట్ల తాలూకు నిరాశా ఛాయలు స్పష్టంగా కనిపించాయి. భాజపా సీట్ల తగ్గుదలకు సరియైన కారణాలు మోడీ అంతరాత్మకు తెలిసినా వాటిని దాచిపెడుతూ తాను చేసిన అభివృద్ధికి, ప్రభుత్వ నిర్ణయాలకు మద్దతుగా నిలిచిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్‌డిఎ సీట్లు తగ్గడానికి ప్రజలపై ప్రభావం చూపిన మోడీ నిర్ణయాలనే ఉటంకిస్తూ, వాటిని సమర్థిస్తూ, వాటి వల్లే ప్రజలు తిరిగి పట్టంకట్టారని ఆయన సూత్రీకరించారు. నిజానికి మోడీకి గత రెండు లోక్ సభల ఎన్నికల్లో బాసటగా నిలిచిన ఉత్తరాది ఓటర్లు, ప్రత్యేకంగా యుపి, రాజస్థాన్ ప్రజలు ఆయనను నిరాకరించారు. అందుకు రకరకాల కారణాలున్నాయి.

గతంలో ఓట్లేసిన ప్రజలు ఈసారి మోడీ పట్ల వ్యతిరేకతను ప్రదర్శించినా.. దానిని పరిగణనలోకి తీసుకొని పునఃసమీక్ష చేసుకొనే దిశగా ఆ పార్టీ వెళ్ళదు. జనాన్ని బాధించిన అంశాలను వెనక్కి తీసుకోకుండా తిరిగి కొత్త మాయమాటలతో వారిని తమ వైపు తిప్పుకోవాలనే ఆలోచనే దాని నైజం. కొత్త వ్యవసాయ చట్టాల విషయంలో ఢిల్లీలో ఉద్యమించిన రైతులకు క్షమాపణలు చెప్పడం తప్ప మోడీ పదేళ్లలో ఎక్కడ వెనక్కి తగ్గలేదు. పంజాబ్, హర్యానా రైతుల ఇక్కట్లు, అగ్నివీర్ విధానం, మణిపూర్ మంటలు భాజపాకు ఓట్ల ద్వారా నిరసనను తెలిపాయి. రామమందిర నిర్మాణం దేశాన్ని ప్రభావితం చేస్తుందనుకుంటే అయోధ్యలోని భాజపా అభ్యర్థి ఓటమి పాలవడం మోడీకి షాక్ తగిలినట్లే. దేశ జనుల నాడి పూర్తిగా పట్టు దొరికినట్లు వ్యవహరించిన ఆయనకు కూడా తలకెక్కని దెబ్బఇది. మత ఛాందసాన్ని తెగేదాక లాగితే అసలుకే మోసమని గ్రహింపు వస్తే మంచిదే. కడుపులో చల్ల కదలకుండా బతికేవారికి మతం ప్రాణ సమానంగా అనిపిస్తుంది. కానీ రెక్కాడితే తప్ప డొక్క నిండనివారికి మతం కన్నా జీవితమే ముఖ్యం.రెండు మార్లు నమ్మినవారు ఈసారి ఆయన్ని వద్దనుకున్నారు. దేశ ప్రజల బాగోగుల పట్ల నిజంగా బాధ్యత ఉంటే రాబోయే పాలన లో వాటి పట్ల నిర్ణయాలు మార్చుకోవాలి. 2014, 2019 ఎన్నికల్లో ఘన విజయాన్ని ఇచ్చిన ఓటర్లు ఈసారి 'ఇండియా' కూటమి వైపు ఎందుకు కొంత మొగ్గు చూపారో భాజపా ఆలోచించాలి. 2014లో 282, 2019 లో ఏకంగా 303 సీట్లు సాధించుకున్న బిజెపి ఈసారి 240 కే పరిమితమైంది. మిత్ర పక్షాలతో కలిస్తే తప్ప సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోలేని దుస్థితి. 'ఓడి గెలిచిన మోడీ' అని, 'బచ్ గయా!' అని పత్రికలు పతాక శీర్షికలు పెట్టేందుకు సాహసించాయంటే ఆ తలవంపు సామాన్యం కాదు. ఎందుకంటే 'చార్ సౌ పార్' అని, బిజెపి కనీసం 370 సాధిస్తుందని మోడీ వందల సభల్లో పునరుద్ఘాటించారు. విడతల వారీగా పోలింగ్ పూర్తవుతున్న కొద్దీ కొత్త విమర్శలను మొదలెట్టారు. 'ఇండియా' కూటమి గెలిచే సీట్ల సంఖ్యను అడ్డుకోవడానికి మతాన్ని పూర్తిగా వాడుకున్నారు. కాంగ్రెస్ గెలిస్తే మందిరం లోని రాముణ్ణి మళ్ళీ డేరాలోకి మార్చుతుందని అన్నారు. అయితే ఆయన అతివాద మత దృక్పథం నచ్చని ఓటర్లు మరింతగా వ్యతిరేకంగా వెళ్లారని ఫలితాలు చెబుతున్నాయి.మిత్రపక్షాలు తోడు వచ్చినా, రాకున్నా సొంతంగా బిజెపికి ప్రభుత్వం ఏర్పాటు చేసే బలం రావాలని మోడీ కోరుకున్నారు. ప్రజలందరికీ నచ్చినా, నచ్చకపోయినా తమ నిర్ణయాలు ఏకపక్షంగా పార్లమెంటులో ఆమోదం పొందాలని ఆశించారు. అయితే గత పదేళ్ల పాలనలో ప్రభుత్వ నిర్ణయాల వల్ల నష్టపోయిన వారు, వాటిని వ్యతిరేకించిన వాళ్లు 'ఇండియా' కూటమి వైపు వెళ్లారు. కేంద్రంలో బిజెపి వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటున్న జాతీయ, ప్రాంతీయ పార్టీలు కూటమిగా కాంగ్రెస్‌కు మద్దతు నిలవక తప్పని విపత్కరత ఏర్పడింది. ఇలా తన శత్రువులను పెంచుకొని మోడీ పాత ఓటర్లకు దూరమయ్యారు. ఇదంతా కాంగ్రెస్ కు కలిసిరావడం దేశానికి మేలు చేసిందనాలి. ఎందుకంటే పదేళ్ల అనంతరం లోక్‌సభలో ఒక పార్టీ ప్రతిపక్ష హోదాను అందుకుంది. లోక్‌సభలో ప్రతిపక్షంగా ఉండడానికి ఎన్నికల ఫలితాల్లో రెండో స్థానంలో ఉన్న పార్టీ కనీసం 10% సీట్లు గెలిచి ఉండాలి. మన లోక్‌సభలో 543 స్థానాలున్నాయి. అందులో కనీసం 55 సీట్లు గల పార్టీకి సభలో ప్రతిపక్ష హోదా లభిస్తుంది. అయితే గత పదేళ్ల బిజెపి పాలన ప్రతిపక్షం లేకుండానే గడిచింది. 2014 ఎన్నికల్లో రెండో పెద్ద పార్టీ అయిన కాంగ్రెస్‌కు 44, అదే పార్టీకి 2019లో కేవలం 52 స్థానాలు మాత్రమే వచ్చాయి.అందువల్ల ఈ పదేళ్ల కాలం బిజెపికి ఎదురు లేకుండా పోయింది. దాని ఫలితాన్ని దేశం అనుభవించింది. నోట్ల రద్దు, ఆర్టికల్ 370 తొలగింపు, పౌరసత్వ సవరణ చట్టం, ట్రిపుల్ తలాక్, ఇడబ్ల్యుఎస్ కోటా ఆమోదం, జిఎస్‌టి.. ఇలా ఎన్నో బిల్లులు అడిగేవారు లేక బిజెపి సభ్యుల హర్షాతిరేకాలు, బల్లపై చరుపులతో ఆమోదం పొందాయి. ఈసారి కాంగ్రెస్‌కు 99 సీట్లు వచ్చినందు వల్ల ఆ పార్టీకి అధికారిక ప్రతిపక్ష హోదా లభిస్తుంది. దానికి చట్టబద్ధ అధికారాలు ఉంటాయి. రాబోయే లోక్‌సభలో అన్ని ప్రభుత్వ నిర్ణయాలపై చర్చకు ఆస్కారముంటుంది. భిన్న పార్టీల సభ్యులకు మాట్లాడేఅవకాశం లభిస్తుంది. ప్రశ్నించే గొంతులు పెరుగుతాయి.ఆ చర్చ రికార్డు అవుతుంది.

మీడియాలో ప్రాముఖ్యత పెరిగి విషయం ప్రజలదాక వెళుతుంది. ప్రభుత్వ నిర్ణయాలపై ప్రతిపక్ష నాయకుడి విశ్లేషణకు, వాదనకు గౌరవం, విలువ లభిస్తాయి. రెండు వందలకు పైగా ఉండే విపక్ష సభ్యుల గొంతు పార్లమెంట్ గోడలు కూడా దాటుతుంది. వాకౌట్ చేసిన, బహిష్కరణకు గురైన సంఖ్యాపరంగా దృశ్యం కంటికి అనేలా ఉంటుంది.